WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జనవరి 19, 2025 | సంపుటి - 21 | సంచిక 123 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



జనజీవన స్రవంతిలో కలిసి పునరావాసం పొందండి

మీ సంక్షేమం మా బాధ్యత

## ఆయుధాలు వదలండి.. అజ్ఞాతం వీడండి

- నక్సల్స్, మాజీ నక్సల్స్ కుటుంబాలతో భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు
- 22 మంది మిలీషియా సభ్యుల లొంగుబాటు

వివరాలు 3లో



2

## మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ మృతి

- ధృవీకరించని పోలీసు వర్గాలు
- మావోయిస్టు పార్టీ సౌత్ బస్తర్ కమిటీ పేరుతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న లేఖ
- నిజమా ? వ్యూహమా ? అనే దానిపై ఉత్కంఠ

## ఆర్జీకర్ లైంగికదాడి కేసులో సంజయ్‌రాజ్‌ను దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు



2

కోల్‌కతా, నినాదం:

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కేసులో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. శిక్షలను సోమవారం ఖరారు చేస్తామని తెలిపారు.

## అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్దాలు

- తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర
- మాజీ మంత్రి హరీశ్‌రావు



2

హైదరాబాద్, (నినాదం):

ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

## పాతకార్డులపై అమాత్యుల్లో భయమెందుకు?



- అనర్హులను తొలగించడంలో
- మీనమేషాలెందుకు
- అర్హులకే కార్డులు అందాలి..
- బియ్యం ధరలు పెంచాలి
- అప్పుడే దుబారాకు కళ్లెం వేయగలం

4

పెంచి పోషించిన ఉగ్రవాదమే

# పాక్‌ను దహిస్తోంది

- సీమాంతర ఉగ్రవాదం ఇప్పుడు శాపంగా మారింది
- పాకిస్థాన్‌పై మండిపడ్డ విదేశాంగ మంత్రి జైశంకర్



ముంబయి, నినాదం:

తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో జైశంకర్ దాయాదిపై విమర్శలు గుప్పించారు. 2లో..

# రూ.3,500 కోట్లు

- తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి
- మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం



హైదరాబాద్,జనవరి18(నినాదం):

తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.







## రెగ్యులరైజేషన్ ఎర..

# రూ2 కోట్లకు టోకరా

## గిరిజన గురుకులాల్లో భారీగా వసూళ్లు

**తమ సమస్యలు పరిష్కారం చేస్తారని నమ్ముకున్న సంఘ నాయకులే నట్టేట ముంచారు. ఏండ్ల తరబడి చాలీ చాలని వేతనాలతో కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న తమను రెగ్యులర్ చేస్తామని ఆ సంఘ నాయకులే నమ్మించి మోసం చేసిన ఘటన 18నెలల తర్వాత వెలుగులోకి వచ్చింది.**

- పర్మనెంటు పేరుతో పచ్చిమోసం
- 450 మంది బాదితుల ఆందోళన
- తీసుకున్నవి తిరిగివ్వమంటే బెదిరింపులు
- ఆలస్యంగా వెలుగుచూసిన వ్యవహారం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న సుమారు 450 మంది కాంట్రాక్ట్ గిరిజన ఉద్యోగుల నుంచి ఆ సంఘ నేతలే రూ.2 కోట్ల మేర వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వసూళ్ల దందాకు పాల్పడిన నేతలు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ముఖం చాటేస్తున్నట్లు తెలిసింది. తమ ఉద్యోగాలు రెగ్యులర్ కాలేదని, తమ వద్ద నుంచి తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలంటే ఉన్న ఉద్యోగం ఊడుతుందంటూ బెదిరింపులకు పాల్పడుతుంటంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

▸▸తరువాయి2లో

# సింగపూర్‌లో బిజీగా సీఎం రేవంత్

- మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ
- సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు
- సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు



హైదరాబాద్,జనవరి18(నినాదం):

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక 2లో..

రేషన్‌కార్డుల జారీ

# నిరంతర ప్రక్రియ

- కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు
- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్, నినాదం:



రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ



సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నినాదం:

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. 2లో

## మెట్రో ప్రయాణం.. నిలిచినప్రాణం



మెట్రోలో గుండెను తరలిస్తున్న కామినేని వైద్యులు

వివరాలు 2లో..

ఉద్యోగులకు జీతాలు

## ఇవ్వలేని దుస్థితి



- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

65 లక్షల మందికి

# ఆస్తిహక్కు కార్డులు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, నినాదం:

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల 2లో..

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

**మొదటిపేజీ తరువాయి**

రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

**సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు**

సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి.ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.



# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

**హైదరాబాద్, నినాదం:**
ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ ఛైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

**హైదరాబాద్,జనవరి18(నినాదం):**
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జయశంకర్ భూపాలపలి బ్యూరో/ములుగు ప్రతినిధి (నినాదం):**

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పూజారి కంకేర్ మారేడు బాక అడవుల్లో రెండు రోజుల క్రితం జరిగిన ఎదురు కాల్పుల్లో తెలంగాణకు చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ హతమయ్యారు. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్‌తో పాటు మరో 17మంది మృతి చెందినట్లు ధృవీకరించారు. దామోదర్ స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి కాగా దాదాపు 30 ఏళ్ల క్రితమే అజ్ఞాతంలోకి వెళ్లారు. దళ సభ్యుడి నుంచి తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరి స్థాయికి ఎదిగిన దామోదర్ మావోయిస్టు యాక్షన్ టీంలకు ఇంచార్జీగా వ్యవహరిస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా తెలంగాణ, చత్తీస్‌ఘడ్ పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. ఆయనపై


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण बस्तर डिविजनल कमेटी
प्रेस वक्तव्य

చత్తీస్‌గఢ్‌లో రూ. 50 లక్షల రివార్డు ఉండగా తెలంగాణలో 25లక్షల రివార్డును ప్రకటించారు. గత ఆరు నెలల క్రితమే మావో యిస్టు పార్టీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించినట్లు సమాచారం. బారీ మూల్యం చెల్లించిన మావోయిస్టు పార్టీ... చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకుంది. గురువారం రెండు రాష్ట్రాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసు బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూజారికాంకేర్–మారేడుబాక అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీస్ బలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతి చెందగా అందులో తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరీ దామెదర్ హతమయ్యాడు.అయితే ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకోగా మరో ఐదు మృతదేహాలను మావోయిస్టులు తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ మావోయిస్ట్ పార్టీ సెక్రటరీ దామోదర్ మృతి చెందడం పార్టీకి బారీ ఎదురు దెబ్బ తగిలినట్లు చర్చ జరుగుతోంది. దామోదర్ మృతితో ములుగు జిల్లా కాల్వపల్లిలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# రెగ్యులరైజేషన్ ఎర.. రెండు కోట్లకు టోకర?

**మొదటిపేజీ తరువాయి**

**గత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందని నమ్మించి**

రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో సుమారు 450 మంది గిరిజన కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నుంచే కాంట్రాక్ట్ పద్దతిలో ఉద్యోగులను సంఘ నాయకులు నమ్మించి వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. సుమారు 23ఏండ్లుగా పనిచేస్తున్నా అప్పటి ప్రభుత్వాలు రెగ్యులర్ చేయకపోవడంతో చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. గత ఎన్నికలకు ముందు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్దతిలో ఉద్యోగాలు లేకుండా రెగ్యులర్ చేస్తామంటూ ప్రకటన చేసింది. అయితే అప్పటి ప్రభుత్వం చేసిన ప్రకటనతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంఘం నాయకులు ఆశలు చూపించారు తమ ఉద్యోగాలు రెగ్యులర్ అయితే తమ కష్టాలు తొలగిపోతాయని ఆశించారు. అయితే గత ఎన్నికల్లో అప్పటి బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవడంతో కాంట్రాక్టు ఉద్యోగుల ఆశలు నిరాశలె అయ్యాయి. కొత్తగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువు దీరడంతో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ పై ఇలాంటి ప్రకటన లేకపోవడంతో గిరిజన ఉద్యోగులు ఆ సంఘ నాయకులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

**ఆశ చూపి..అక్రమ వసూళ్లు**

గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల విషయంలో చేసిన ప్రకటనతో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘ నేతలు వసూళ్లకు తెరలేపారు. మళ్లీ ప్రభుత్వం రాగానే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయిస్తామంటూ ఉద్యోగ సంఘ నాయకులు ఒక్కో ఉద్యోగి నుంచి వసూళ్ల దందా మొదలుపెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 450మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి రూ.2కోట్ల మేర వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సంఘ నాయకులకు డబ్బులు ఇచ్చిన గిరిజన కాంట్రాక్టు ఉద్యోగులు సంఘం నేతల చుట్టూ తిరుగుతున్నారు. పలు జిల్లాల్లో రాతపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేసి డబ్బులు ఇప్పించాలని వేడుకుంటున్నారు.

**డబ్బులు తిరిగి ఇవ్వమంటే**

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయిస్తామంటూ వసూళ్లకు పాల్పడిన సంఘ నేతలు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలంటే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్‌కు సంబంధించిన ఫైల్ సీఎం దగ్గర ఉందంటూ బుకాయిస్తున్న సంఘ నాయకులు ఎవరైనా గట్టిగా అడిగితే ఉన్న ఉద్యోగం ఊడుతుందంటూ బెదిరింపులకుపాల్పడుతున్నట్లు కొంత మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆవేదన aవ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఆశపడి అప్పులు చేసి బంగారం తాకట్టు పెట్టి డబ్బులు ఇస్తే తమకు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విచారణ చేసి న్యాయం చేయాలని**

తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేయిస్తామంటూ నమ్మించి డబ్బులు వసూలు చేసిన విషయంపై సమగ్ర విచారణ చేయాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆదిలాబాద్‌లో జిల్లాకు చెందిన కొంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురుకుల పాఠశాల, కళాశాలలో కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగుల నుండి రెగ్యులర్ చేస్తామని వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇప్పించి వసూళ్లకు పాల్పడిన వారిపై న్యాయవిచరణ జరిపించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని కోరుతున్నారు.



## పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

'మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

## ఆర్జీ కర్ హత్యాచార కేసులో సంజయ్‌రాజ్‌ను దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు

కాగా, గత ఏడాది ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్‌పై హత్యాచార సంఘటన జరిగింది. సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఆగస్ట్ 10న అతడ్ని అరెస్ట్ చేశారు. కలకతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన ఈ కేసులో 120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని కోర్టులో వాదించింది. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. దీంతో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖారారు చేస్తామని కోర్టు వెల్లడించింది.

## అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడిరచింది. దారిద్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడిరది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతుల వారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించుకున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మెట్రో ప్రయాణం.. నిలిచినప్రాణం

**హైదరాబాద్,జనవరి 18(నినాదం):**
హైదరాబాద్ మెట్రో మరో ప్రాణాన్ని కాపాడింది.దేవుడు వరమిచ్చినా పూజారి కరున అవసరమన్నట్లుగా బ్రతికించేందుకు డాక్టర్,కావలసిన అవయవం సిద్ధంగా ఉన్నా ఆ రెండూ సకాలంలో పేషెంటును చేరకపోతే ప్రాణం మిగలదు. ఇలాంటి పలు పరిస్థితుల్లో హైదరాబాద్ మెట్రో గొప్ప సహాయకారి అవుతోంది.సకాలంలో గమ్యాన్ని చేర్చి హార్ట్ పేషెంట్లకు ప్రధాన ప్రాణదాతగా మారుతోంది.ఇలాంటి ఘటనే శనివారం మరోటిజరిగింది.సిటీలోని లక్డీకాపూల్ గ్లోబల్ ఆసుపత్రిలో ఓ పేషెంటుకు గుండెమార్పిడి అత్యవసరముంది. ఆ గుండె ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో ఉంది.దీంతో కామినేని ఆసుపత్రి వైద్యులు మెట్రో రైల్లో గుండెను తరలించారు. దీనికోసం మెట్రో అధికారులు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయగా 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లో చేరుకునేందుకు వీలైంది.సదరు పెషేంట్ కి వైద్యులు సకాలంలో గుండెను అమర్చి అతనిని కాపాడారు. ఇదే రోడ్డు మార్గంలో అయితే ఎంత వేగంగా వెళ్లినా గమ్యస్థానానికి చేరాలంటే గంటకు పైనే సమయం పడుతుంది.కాగా ఇది తెలిసిన నెటిజన్లు థాంక్యూ మెట్రో అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతూ, యాదాద్రి జిల్లా మోటకొండూర్ గ్రామ వాసియైన హృదయ దాత మల్లా నవీన్ కు సైతం జోహార్లు తెలిపారు.





# మంచుగడ్డలా కరిగిపోతున్న విపక్షాల ఐక్యత !

విపక్షాలు ఉమ్మడిగా ప్రజల సమస్యలపై పోరాడడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. పార్లమెంట్ గత శీతాకా సమావేశాల్లో అర్థం లేని చర్చతో అర్థాంతరంగా ముగించేలా చేశారు. రేపటి బడ్జెట్ సమావేశాలు కూడా ఇంతకన్నా గొప్పగా ఉంటాయనుకోవడం భ్రమే. ఎందుకంటే విపక్షాలు ఒక ఎజెండాతో పోతున్నాయి. అధికారపక్షం మరో ఎజెండాతో వస్తోంది. ఈ క్రమంలో అసలు ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ అధికార పక్షం వాటిని పక్కకు పోయేలా చేస్తోంది. చర్చకు రాకుండా చేస్తోంది. ఈ క్రమంలో అధికార పక్షాన్ని నిలదీసే శక్తియుక్తులు విపక్షాల్లో కనిపించడం లేదు. కేవలం రచ్చ చేయడం, వాకౌట్ చేయడం, పార్లమెంట్ ముందు ధర్నా చేయడమే తమ పోరాటంగా మలచు కుంటున్నారు. అందరి లక్ష్యం అధికారమే తప్ప..దేశం, ప్రజలు అన్న ఎజెండా కనిపించడం లేదు. బహుశా ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి భారతదేశంలో మునుపెన్నడూ లేదు. ప్రజలను పట్టించుకోని పాలకులు, ప్రతిపక్షాలను చూస్తున్నాం. ప్రతిపక్షమంటే విమర్శలు చేయడం, పాలకపక్షం అంటే అధికారాన్ని తనివితీరా అనుభవించడం అన్నది రూఢ చేసుకున్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌తో విపక్షాలను ఐక్యం చేసినా అది బలంగా ముందుకు సాగలేక పోతోంది. గత పదేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఇది అర్థం చేసుకోవచ్చు. ప్రధాన సమస్యవేవీ చర్చించవడం లేదు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటివి ఎన్నో సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. నిజానికి పాలకపక్షం గట్టిగా ఉంటే అధికారపక్షం భయంగా ఉంటుంది. నిర్ణయాలు తీసుకునే ముందు జాగ్రత్త వహిస్తుంది. అయితే మోడీ అధికారం చేపట్టాక ఆయనకు అన్నీ కలసి వస్తున్నాయి. గట్టిగా విపక్షం లేకుండా పోయింది. విపక్షం ఉన్నా నిలదీయ లేదన్న భరోసా దక్కింది. అసలు పార్లమెంట్‌కు వచ్చి గట్టిగా నిలబడి సమాధానం చెప్పే అవకాశం కూడా మోడీ కల్పించుకోవడం లేదు. పార్లమెంట్ సమావేశాల సమయంలో మోడీ ఎప్పుడూ కనిపించడం లేదు. ఇక ఏదైనా సమస్య లేవనెత్తితే ఎదురుదాడి రాజకీయాలతో సరిపుచ్చు తున్నారు. ఇలా దేశం అంటే పాలకులు,ప్రతిపక్షం అన్న విధంగా మారింది. ప్రజలు, వారి సమస్యలు, దేశం గాలికి ఎగిరిపోయింది. ఈ క్రమంలో విపక్షాల మధ్య ఐక్యత కూడా ఐసుగడ్డలా కరిగిపోతోంది. ఢల్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి అని ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే వ్యాఖ్యానించారు. కాబట్టి ఇకముందు కూటమి అన్నది ఉండదు. మొత్తంగా ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే గొప్ప. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడిరచడమే లక్ష్యంగా కూటమి ఏర్పడిరది. అనూహ్యంగా నితీశ్ మోడీ చంకలో చేరడంతో కూటమిలో కాంగ్రెస్ పెద్దన్న పాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవా లన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టల పాత్ర కూడా అంతంతమాత్రమే. ఏచూరి మరణంతో అదికూఆడా లేకుండా పోయింది. బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరి పోరే తమ సిద్ధాంతంగా లెఫ్ట్ పార్టీల నేతలు ఎంచుకున్నారు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ వామపక్షాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో ఒక్క అసెంబ్లీ సీటు గెలిచారు. ఎపిలో అలాంటి అవకాశం కూడా లేదు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లింది. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం లేకుండా పోయింద. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినా...లోక్‌సభ ఎన్నికల నాటికి ఢల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒంటరి పోరాటానికే సిద్ధమయ్యారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, మమతా బెనర్జీలు మద్దతు పలికారు. ఢల్లీలో కాంగ్రెస్ కన్నా ఆప్ బలంగా ఉందన్న వాదనను వీరు తీసుకునివచ్చారు. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే అఖిలేశ్ వ్యవహరించారు. మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమవుతున్నాయి. జమ్మూకశ్మీర్ ‵లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు దిగారు. వయోభారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోంది. పదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి మధ్యే అన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోటీకి సిద్ధమైంది. ఇదో రకంగా ఆప్‌ను దెబ్బతీసే చర్యగానే చూడాలి. ఢల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిరదని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. అయితే కూటమి కట్టడం వల్ల మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లాభించిందనే చెప్పాలి. అవసానదశలో ఉన్న ఆ పార్టీ విపక్ష స్థాయికి ఎదిగింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అన్ని పార్టీలు కూటమి నుంచి వైదొలిగినా కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదు. కుటుంబం లోని ముగ్గురు సభ్యులు పార్లమెంటులో ప్రవేశించారు. ఇలా అన్ని పార్టీలు కుటుంబపార్టీలుగా మారాయి. కాబట్టి ప్రజలకన్నా కుటుంబ సమస్యలకే వీరు ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్లమెంటులో సమస్యలపై చర్చ కూడా అందుకే మొక్కుబడిగా సాగుతున్నాయి. విపక్షాల అనైక్యతను మోడీ తనకు అనుకూలంగా మలచుకుని మూడోసారి ప్రధానిగా దేశాన్ని ఏలుతున్నారు. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కూడా మోడీని నిలదీసే విషయంలో ముందుకు రారని తేలిపోయింది. మొత్తంగా అధికార పక్షాన్ని గట్టిగా నిలదీసే విపక్షం దేశం లేకపోవడం ప్రజల దౌర్భాగ్యం కాక మరోటి కాదు.

# పాతకార్డులపై అమాత్యుల్లో భయమెందుకు?

## అనర్హులను తొలగించడంలో మీనమేషాలెందుకు అర్హులకే కార్డులు అందాలి.. బియ్యం ధరలు పెంచాలి అప్పుడే దుబారాకు కళ్లెం వేయగలం



**హైదరాబాద్, నినాదం:**


నకిలీ రేషన్ కార్డులను ఎత్తేయడంలోనూ..బియ్యం ధరలు పెంచడం లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దుబారా తగ్గించుకుంటే తప్ప అప్పులు కట్టలేని దుస్థితి ఉంది. ఈక్రమంలో ఒక్కో పథకాన్ని సమీక్షించుకుని ముందుకు సాగాల్సి ఉంది. కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చే క్రమంలో పాతవి తొలగించడం లేదని పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. పాతకార్డులు తొలగిస్తే ఎక్కడ తమ ఓటుబ్యాంక్ గల్లంతు అవుతుందో అన్న భయం నేతలను వెన్నాడుతోంది. నిజానికి పాత కార్డుల్లో అనర్హులను తొలగించాల్సిందే. దీనికి ధైర్యంగా ప్రకటన చేయాలి. ఇందులో తప్పులేదు. అలాగే అనర్హులకు కార్డులు ఇచ్చి బియ్యం ఇవ్వడం అన్నది దుబారా కిందకే వస్తుంది. అలాగే 2025లో కూడా ఇంకా రూపాయికే కిలో బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా దుర్మార్గమైనదే. ఈ రెంటినీ సమీక్షించకుంటే ఖజానాకు బొక్క పడుతూనే ఉంటుంది. ఇకపోతే చాలామంది అర్హులు కార్డులకోసం గత దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రజల సుదీర్ఘ ఎదురుచూపులకు తెరపడనుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో కొత్త రేషన్‌కార్డులు రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పౌరసరఫరాల శాఖ అనేక వడపోతల అనంతరం జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఏ చిన్న పథకం పొందాలన్నా ముందుగా అడిగేది రేషన్‌కార్డే. పేదలకు గుర్తింపు కార్డుగా మారిన రేషన్ కార్డులను దాదాపు దశాబ్ద కాలం పాటు కేసీఆర్ సర్కార్ అందజేయ లేదు. ఎప్పుడు అడిగినా ఇదిగో, అదిగో అంటూ కాలం వెళ్లదీసారు.

**తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారే**

ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో పేదలకు రేషన్‌కార్డులు అందలేదు. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్‌కార్డు లేక ఎందరో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఆఖరికి ఆస్పత్రుల్లో చికిత్స పొందడానికి కూడా రేషన్‌కార్డే ప్రమాణికంగా ఉండటంతో పేద ప్రజలు రేషన్ కార్డుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ పేదల నిరీక్షణ ఫలించింది. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులను అందజేస్తోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకురానున్న ఐదు గ్యారెంటీలు అమలు చేయాలంటే ముందుగా అర్హులను గుర్తించాలి. ఆవిధమైన అర్హుల గుర్తింపు కోసమే ముందుగా రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఇటీవలే నిర్వహించిన ఇంటింటి సర్వేతోపాటు... ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం వివరాలు సేకరించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులకు అర్హమైనవిగా గుర్తించారు. ఈ జాబితాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించి ఈనెల 20 నుంచి 24 వరకు గ్రామసభలు, బస్తీ సభలు నిర్వహించనున్నారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారు చేయనున్నారు. జిల్లా కలెక్టర్లు ఖరారు చేసిన జాబితా ప్రకారం పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేయనుంది. జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదుగ్యారెంటీలైన ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఫీజు రియింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ఆధారం. అందుకే రేషన్‌కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిరది. గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా....ఇప్పుడు మాత్రం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కావాలన్నవారి వివరాలు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయించుకునేవారి వివరాలను వడబోశారు. అన్ని అర్హతలు పరిశీలించిన తర్వాత 6,68,309 కుటుంబాలకు కొత్త కార్డులు అందజేయాలని నిర్ణయించారు. గ్రామసభల అనంతరం కొత్త కార్డులు జారీ చేయనున్నారు. హైదరాబాద్‌లోనే అత్యధికంగా 83 వేల285 మంది అర్హులు ఉండగా...వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6 వేల647 కుటుంబాలు ఉన్నాయి. ప్రస్తుతానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన లేఖలనే కార్డులుగా అందజేస్తారు. కొంతకాలం తర్వాత పాతవారికి, కొత్తవారికి కలిపి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. అయితే ఎప్పటికైనా అర్హులను గుర్తించడం ముఖ్యం. అర్హులకే బియ్యం లేదా ఇతర పథకాలు అందాలి. అలాగే బియ్యం ధరలను కనీసం పది రూపాయలైనా చేయాల్సిందే.

# 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

## ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




న్యూఢిల్లీ, నినాదం:

వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.

20 నిముషాల్లో

# ప్రాణాలతో బయటపడ్డా

## షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల

న్యూఢిల్లీ :

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.



కుంభమేళాకు పెరుగుతున్న

# భక్తజన తాకిడి



## దేశవిదేశీ భక్తుల రాకతో ప్రత్యేక ఆకర్షణ

ప్రయాగ్‌రాజ్ :

కుంభమేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండిపోతోంది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్యస్నానాలే కనిపిస్తున్నాయి.రోజూ రెండుకోట్లకు తగ్గకుండా భక్తులు వస్తున్నట్లుగా అంచనా వేస్తున్నారు. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్య స్నానాలు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. నదీ స్నానం సర్వ పాప హరణం అని హిందూ ధర్మశాస్త్రం చెబుతోంది. అందులోనూ పరమ పవిత్రమైన గంగా నది, తోడుగా యమున, అంతర్వాహినిగా సరస్వతి ఒకేచోట సంగమించే ప్రదేశంలో నదీ స్నానం ఆచరించడం జన్మజన్మల పాపాలను హరిస్తుందనేది హిందువుల విశ్వాసం. పైగా.. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ఇది. ఇప్పుడు తప్పితే . మళ్లీ ఇలాంటి మహా కుంభమేళాలో పాల్గొనడం దాదాపుగా అసాధ్యం. అందుకే.. పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అందులోనూ, మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం రావడంతో.. వివిధ వర్గాలకు చెందిన 13 అఖాడాలు మహాకుంభమేళాకు వచ్చాయి. ఈ అఖాడాలు తెల్లవారుజామున 3 గంటలకు బ్రహ్మముహూర్తంలో అమృత స్నానాలు ప్రారంభించేస్తున్నారు. ఏరోజు కూడా కోటిన్నరకు తగ్గకుండా భక్తులు అమృత స్నానాలు ఆచరించినట్లు మహా కుంభమేళా అధికారులు ప్రకటించారు. దాదాపు 10 వేల ఎకరాల కుంభనగర్‌లో ఎటుచూసినా భక్తగణమే కనిపిస్తున్నారు. సంక్రాంతి తరువాత వచ్చే ఉత్తరాయణ పుణ్య తిథి.. ఫిబ్రవరి 3వ తేదీన వచ్చే వసంత పంచమి. ఆ రోజు కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది విదేశీయుల గురించి. సామాన్యులు, సాధువులు, అఖాడాలతో కలిసి పుణ్యస్నానం ఆచరించేందుకు అమెరికా, యూరప్, ఇతర దేశాల నుంచి తరలి వస్తున్నారు. బహుశా తాము గత జన్మలో భారత్‌లో పుట్టి ఉంటామంటూ సగర్వంగా చెప్పుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేయడం తమకు దక్కిన వరం అని సంబరపడిపోతున్నారు ఫారెనర్స్. పైగా.. ఏర్పాట్లు కూడా అంతే ఘనంగా చేసింది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం. ఈసారి 40 కోట్ల మంది వస్తారనే అంచనాలతో.. అంతకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేశారు. ఇక సంధ్యాసమయంలో త్రివేణీ సంగమం ఘాట్ వద్ద నదీమతల్లికి ఇచ్చే హారతుల్ని చూసేందుకు రెండు కళ్లూ చాలడం లేదు.

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

హైదరాబాద్:

తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడిరచారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

# నదుల అనుసంధానంతోనే..

# కరువు దూరం

- బనకచర్ల ద్వారా గోదావరి నీటిని తరలిస్తా..
- ఏపీకి పోలవరం ప్రాజెక్ట్ జీవనాడి
- ఎన్టీఆర్ రాజకీయంగా చరిత్ర సృష్టించారు
- మైదుకూరు పర్యటనలో సీఎం చంద్రబాబు



**కడప,జనవరి18 (నినాదం న్యూస్):** నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మీసం తిప్పేలా చేస్తామని అన్నారు. బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవితాశయమని ఉద్ఘాటించారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకు గోదావరి నీరు తీసుకువస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ÷ూను కూడా రాయలసీమ బిడ్డనే అని గుర్తుచేశారు. నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని తెలిపారు.కడప స్టీల్‌ఎ÷-లాంట్ కూడా పూర్తి చేస్తామన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిచేసి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ నెల చివర్లోనే వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని అన్నారు. గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు అని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించారు. 'ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్' అని చంద్రబాబు కొనియాడారు. 'ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

## అమిత్ షాకు ఆంధ్రాలో పర్యటించే హక్కు లేదు

- వైఎస్ షర్మిల



**అమరావతి, జనవరి 18 (నినాదం న్యూస్):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శనివారం ఏపీలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేయగా అమిత్ షా పర్యటనను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలుపాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని ట్విటర్‌లో ఆరోపించారు. అమిత్ షా పర్యటనను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని సూచించారు. దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి. తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అంటే దేశ ద్రోహంతో సమానమని అన్నారు. దేశ ద్రోహుల వ్యాఖ్యలను ఖండించకుండా, క్షమాపణలు చెప్పాలని అడగకుండా, అతిథి మర్యాదలు చేసే వాళ్ళు కూడా ఈ దేశానికి ద్రోహం చేసినట్లేనని ఏపీలో కూటమి నాయకులను విమర్శించారు. రాష్ట్రంలోని దళిత, బహుజన, ఆదివాసీ, మైనారిటీ ప్రజల మీద గౌరవం ఉంటే అమిత్ షాతో బహిరంగ క్షమాపణలకు డిమాండ్ చేయాలని కోరారు.



| S. No. | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 17-01-2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | BRANCH NAME : SABBAVARAM | | | | |
| 1 | Lalam Umadevi | 4723567 | 001 | 99,964.82 | 17.50 |
| 2 | Aynam Srinivasarao | 4729415 | 003 | 5,20,563.75 | 93.70 |
| 3 | Pothala Govind | 4729558 | 001 | 1,17,398.92 | 20.50 |
| 4 | Notla Krishna | 4731602 | 002 | 1,07,004.72 | 19.00 |
| 5 | Notla Laxmi | 4748831 | 001 | 81,399.62 | 14.40 |
| 6 | Pedamentla Gurumurthi Rao | 4767927 | 002 | 2,12,394.91 | 37.00 |
| 7 | Potnuru Prasad | 4770692 | 002 | 2,15,212.70 | 39.00 |
| 8 | Lekkala Venkata Ramana | 4811462 | 001 | 33,310.16 | 6.00 |
| 9 | Sabbavarapu Bindhu Madhuri | 4857860 | 003 | 4,66,959.19 | 82.70 |
| 10 | Lekkala Genash Kumar | 4895005 | 001 | 48,795.41 | 8.60 |
| 11 | Neetipalli Siva Chakrapani Dinesh | 4896247 | 001 | 1,13,360.68 | 20.20 |
| 12 | Madaka Rohith Kumar | 4916449 | 003 | 3,99,550.84 | 70.10 |
| 13 | Pilli Shasi Kumar | 4916480 | 001 | 64,759.19 | 11.30 |
| 14 | Yenadapalli Vinay Kumar | 4919140 | 001 | 2,00,164.25 | 34.80 |
| 15 | Yerramsetti Sravanthi | 4919293 | 001 | 88,649.29 | 16.50 |
| 16 | Muthyala Davidu | 4919896 | 001 | 28,574.87 | 5.00 |
| 17 | Nakka Srinu Nakka | 4920437 | 001 | 2,18,949.59 | 38.20 |
| 18 | Lalam Usha | 4923769 | 001 | 83,320.76 | 14.60 |
| 19 | Yerra Lakshmanamma | 4924385 | 001 | 2,15,263.42 | 38.00 |
| 20 | Battina Lakshmana Hemanth | 4924517 | 001 | 1,64,223.36 | 29.00 |
| 21 | Sandrana Hema | 4924861 | 001 | 29,551.29 | 5.30 |
| 22 | Kovela Siva Ram | 4925902 | 001 | 52,924.60 | 9.50 |
| 23 | Balireddy Raviteja | 4936145 | 001 | 28,338.02 | 5.10 |
| 24 | Maddu Vanaja | 7378778 | 001 | 7,57,262.75 | 156.00 |
| 25 | Gavara Laxmi | 7380206 | 005 | 6,30,484.81 | 110.90 |
| 26 | Sabbavarapu Vijayalaxmi | 7388210 | 005 | 20,03,986.10 | 397.30 |
| 27 | Yendapalli Siva | 7389171 | 002 | 1,07,279.40 | 18.50 |
| 28 | Rapeti Maheswari | 7390176 | 001 | 16,37,824.58 | 285.00 |
| 29 | Vanka Laxmana Rao | 7393460 | 004 | 2,47,153.93 | 44.30 |
| 30 | Sabbavarapu Satyanarayana | 7398105 | 002 | 11,26,668.53 | 192.40 |
| 31 | Abothu Jyothi | 7398685 | 001 | 7,87,999.69 | 138.30 |
| 32 | Birakgari Mahaboob Basha | 7403610 | 003 | 1,81,174.50 | 33.60 |
| 33 | Kumburu Subbaraju | 7417895 | 001 | 9,26,973.45 | 161.20 |
| 34 | Jagarapu Ramesh | 7456602 | 002 | 4,02,506.91 | 70.70 |
| 35 | Palla Rama Krishna | 7472522 | 001 | 6,39,203.47 | 113.00 |
| 36 | Gavara Bhaskararao | 7479531 | 002 | 15,80,809.79 | 275.30 |
| 37 | Chintalapati Indra Sena Varma | 7488200 | 001 | 6,38,750.87 | 112.00 |
| 38 | Manday Pavan | 7495036 | 002 | 2,15,106.37 | 38.30 |
| 39 | Kolli Devi | 7508509 | 001 | 88,205.81 | 16.00 |
| 40 | Mazher Rabhani Syed | 7558147 | 001 | 5,87,484.84 | 104.40 |
| 41 | Angati Ramanamma | 7587723 | 004 | 9,27,121.55 | 166.30 |
| 42 | Ganivada Peddinaidu | 7663965 | 001 | 4,13,920.15 | 72.80 |
| 43 | Bandham Yerni Kumari | 7673521 | 001 | 2,70,083.68 | 47.50 |
| 44 | Karukonda Chinnarao | 7674382 | 001 | 3,32,343.55 | 57.80 |
| 45 | Gandreddi Satish | 7679357 | 001 | 77,723.49 | 13.00 |
| 46 | Vodiboina Ramana | 7707395 | 002 | 3,67,791.74 | 64.40 |
| 47 | Vadaboyina Kanakaraju | 7721299 | 005 | 5,33,422.03 | 94.50 |
| 48 | Duli Naresh | 7763235 | 001 | 2,78,525.32 | 50.00 |
| 49 | Mallavarapu Teja | 7763588 | 002 | 2,58,958.62 | 45.30 |
| 50 | Kanuri Ramanamma | 7771110 | 001 | 4,16,025.22 | 73.60 |
| 51 | Gandepalli Naveen | 7772111 | 002 | 2,27,058.79 | 40.30 |
| 52 | Bhisetti Sivannarayana | 7794510 | 001 | 25,09,307.21 | 436.10 |
| 53 | Manda Uma | 7827830 | 001 | 4,19,117.87 | 74.10 |
| 54 | Bokam Hemalatha | 7834150 | 001 | 12,50,893.49 | 220.00 |
| 55 | Seelam Venkata Ramana Rao | 7836378 | 001 | 2,48,940.13 | 43.80 |
| 56 | Karri Ganesh | 7848763 | 001 | 2,01,411.56 | 35.50 |
| 57 | Golla Yaswanthgiri | 7856890 | 005 | 2,24,089.18 | 42.20 |
| 58 | Bhisetti Rupavathi | 7908605 | 001 | 3,34,003.19 | 59.20 |
| 59 | Palla Rajesh | 7930158 | 002 | 10,63,396.73 | 205.80 |
| 60 | Papana Suresh | 7957380 | 001 | 7,74,661.91 | 135.80 |
| 61 | Akkireddi Pydiraju | 7960535 | 002 | 22,28,036.38 | 389.60 |
| 62 | Sabbavarapu Bhanu | 7961315 | 001 | 3,31,023.86 | 58.10 |
| 63 | Karanam Laxmi | 7964952 | 001 | 23,48,104.78 | 416.00 |
| 64 | Nammi Nagamani | 7965160 | 001 | 4,85,607.06 | 85.50 |
| 65 | Notla Venkata Laxmi | 7974149 | 001 | 9,24,006.26 | 160.00 |
| 66 | Pillala Hemalatha | 7991432 | 003 | 21,26,112.43 | 376.70 |
| 67 | Bokam Narasimhamurthy | 7996909 | 002 | 8,56,203.31 | 152.40 |
| 68 | Devikumari Nambaru | 8106211 | 001 | 6,41,668.27 | 114.30 |
| | BRANCH NAME : RAVULAPALEM | | | | |
| 69 | Satish Adabala | 3320566 | 001 | 2,08,774.61 | 36.22 |
| 70 | Satti Tulasi Venkata Reddy | 4432658 | 004 | 22,64,296.88 | 402.60 |
| 71 | Pentapati Vijayabhaskar | 4507209 | 001 | 1,45,054.61 | 25.80 |
| 72 | Gurrala Durga Sai | 4535060 | 001 | 1,15,248.72 | 20.26 |
| 73 | Kota Srinivasa Rao | 4561069 | 001 | 45,048.69 | 8.30 |
| 74 | Namala Manikumari | 4562307 | 001 | 28,920.56 | 5.50 |
| 75 | Mallipudi Prasad | 4570292 | 001 | 80,113.36 | 14.10 |
| 76 | Abbireddy Daiva Prasad | 4598232 | 001 | 33,342.28 | 5.80 |
| 77 | Turga Sareswara Pavan Kumar | 4613636 | 001 | 1,22,174.80 | 21.50 |
| 78 | Chikatla Kumar | 4624016 | 003 | 3,85,160.51 | 67.50 |
| 79 | Nimmakayala Sarada Latha | 4667005 | 004 | 17,87,856.61 | 319.20 |
| 80 | Ulisi Nagavenkata Nagendra Prasad | 4726061 | 001 | 1,12,590.23 | 19.90 |
| 81 | Sheik Kalisha Valli | 4734151 | 001 | 70,602.81 | 12.90 |
| 82 | Ganisetti Srinivasarao | 4820758 | 001 | 1,43,779.27 | 25.30 |
| 83 | Bokka Jaya Jagadeesh | 4880032 | 005 | 5,04,460.24 | 93.50 |
| 84 | Tota Veeraveni | 4887980 | 003 | 2,47,657.96 | 44.90 |
| 85 | Pulidindi Vinaya Sree | 4918213 | 001 | 29,147.39 | 5.10 |
| 86 | Rayudu Jayalakshmi | 4922723 | 002 | 6,89,402.52 | 118.50 |
| 87 | Upadrasta Vikramadityan | 4924462 | 001 | 51,244.11 | 9.00 |
| 88 | Karri Ashok Reddy | 4933438 | 004 | 25,82,387.76 | 457.20 |
| 89 | Karri Dhanalakshmi | 4933461 | 003 | 17,33,783.89 | 302.60 |
| 90 | Chinnam Veera Raghavareddy | 7353052 | 001 | 3,33,139.61 | 58.70 |
| 91 | Gummadi Krishnaveni | 7384786 | 001 | 3,15,388.08 | 60.10 |
| 92 | Yalamarti Venkata Annapurna | 7390457 | 001 | 3,16,782.74 | 56.40 |
| 93 | Velagala Eswar Reddy | 7392164 | 002 | 11,67,436.00 | 205.30 |
| 94 | Ummidisetti Venkata Durga Prasad | 7392731 | 003 | 3,69,416.30 | 64.60 |
| 95 | Mathamsetti Bangarayya | 7404938 | 001 | 33,980.80 | 6.00 |
| 96 | Dulam Lakshmana Rao | 7405593 | 001 | 54,517.81 | 9.60 |
| 97 | Chittuluri Eswar Kumar | 7417468 | 002 | 8,49,709.66 | 154.70 |
| 98 | Balla Maha Lakshmi Naga Lalitha | 7417508 | 002 | 12,52,684.09 | 221.00 |
| 99 | Saipureddy Sujatha | 7419780 | 001 | 1,32,310.04 | 23.20 |
| 100 | Pitta Niranjani | 7471222 | 004 | 18,86,650.08 | 325.30 |
| 101 | Kommara Srinivasarao | 7474005 | 001 | 87,090.17 | 15.50 |
| 102 | Gadhi Durgaprasad | 7499300 | 001 | 1,20,684.07 | 21.20 |
| 103 | Keta Narasimhamurthy M | 7521790 | 004 | 1,99,033.06 | 35.70 |
| 104 | Chinta Varaprasad | 7528211 | 003 | 18,28,746.48 | 322.00 |
| 105 | Padam Srinivasarao | 7530241 | 003 | 3,63,820.93 | 65.40 |
| 106 | Karri Chandra Sekhar | 7555999 | 006 | 10,50,980.08 | 183.82 |
| 107 | Kommara Veera Raghavulu | 7561760 | 002 | 2,80,367.18 | 49.90 |
| 108 | Yakkala Naga Venkata Subrahmanyam Gupta | 7571751 | 001 | 1,80,024.20 | 31.60 |
| 109 | Grandhi Lakshmi Suryakantham | 7581679 | 001 | 25,83,081.20 | 450.90 |
| 110 | Bandaru Durga Prasad | 7584025 | 001 | 67,091.70 | 12.00 |
| 111 | Kusuma Vijaya Kumar | 7593798 | 003 | 3,19,398.56 | 57.40 |
| 112 | Mogili Durgaprasad | 7613870 | 002 | 1,76,868.33 | 33.15 |
| 113 | Chirra Nagaraju | 7617394 | 002 | 2,59,860.92 | 46.70 |
| 114 | Rayudu Sai Teja | 7627898 | 001 | 1,55,759.94 | 27.30 |
| 115 | Karri Lalitha | 7656111 | 002 | 1,40,727.80 | 25.80 |
| 116 | Ketha Suji | 7658322 | 002 | 7,21,468.35 | 126.70 |
| 117 | Kala Jayaraju | 7662448 | 003 | 15,25,884.70 | 273.10 |
| 118 | Illa Prashanthi | 7665648 | 001 | 1,69,771.95 | 32.10 |
| 119 | Saladi M Venkateswara Rao | 7699112 | 002 | 2,01,994.91 | 36.30 |
| 120 | Anjuri Siluvaraju | 7702106 | 001 | 10,34,978.51 | 183.50 |
| 121 | Guttula Raju | 7713012 | 001 | 1,49,630.85 | 26.15 |
| 122 | Amjuri Krupa Devadasu | 7715040 | 002 | 5,34,982.75 | 94.20 |
| 123 | Jakkampudi Sri Lakshmi Sushmitha | 7722024 | 004 | 7,49,292.05 | 144.60 |
| 124 | Nelapudi Naga Pandu | 7754159 | 002 | 1,03,449.27 | 18.30 |
| 125 | Nakka Nageswara Rao | 7767370 | 004 | 23,20,266.14 | 417.10 |
| 126 | Penninti Krishna Sai | 7783804 | 001 | 5,71,123.54 | 100.30 |
| 127 | Kancharla Narayana Reddy | 7808407 | 002 | 5,49,819.66 | 96.50 |
| 128 | Kovvuri Satyanarayanareddy | 7809693 | 004 | 4,51,681.86 | 77.40 |
| 129 | Pallapati Sudhakrishna | 7812236 | 001 | 1,75,362.13 | 31.70 |
| 130 | Kommara Srinivasu | 7820826 | 003 | 13,88,373.31 | 248.30 |
| 131 | Chitturi Venkta Ramana | 7827422 | 004 | 9,33,728.04 | 160.90 |
| 132 | Golakoti Rohini | 7828722 | 005 | 6,41,252.89 | 114.10 |
| 133 | Bairishetti Srinu | 7853636 | 002 | 2,81,601.14 | 49.10 |
| 134 | Jagadala Manikanta Veera Venkata Subbarayudu | 7860586 | 008 | 35,21,793.20 | 611.30 |
| 135 | Kusumanchi Naveen Kumar | 7901239 | 001 | 1,47,810.51 | 25.80 |
| 136 | Chirla Chandra Vathi | 7960540 | 004 | 12,77,176.77 | 225.90 |
| 137 | Veluguri Ravi Kumar | 7970828 | 001 | 44,114.77 | 7.70 |
| 138 | Chelluboyina Veera Venkata Satyanarayana | 7973316 | 001 | 8,83,666.42 | 153.70 |
| 139 | Bonagiri Veera Venkata Satyanarayana | 8103798 | 001 | 87,898.45 | 15.50 |
| | BRANCH NAME : SUNKARAPALEM | | | | |
| 140 | Tananki Durgayya | 4675846 | 002 | 3,77,369.81 | 65.60 |
| 141 | Mandapati Teja | 4744492 | 001 | 1,78,497.15 | 31.90 |
| 142 | Undurthi Shiva | 4756635 | 001 | 65,343.28 | 11.60 |
| 143 | Korukonda Kumari | 4758384 | 002 | 1,77,963.84 | 31.00 |
| 144 | Chikkala Durga Devi | 4800744 | 002 | 1,36,972.15 | 25.10 |
| 145 | Tatapudi Rani | 4905835 | 001 | 1,51,489.79 | 26.70 |
| 146 | Gurajapu Lovaraju | 4912334 | 002 | 1,19,884.56 | 20.90 |
| 147 | Illa Rambabu | 4913389 | 003 | 2,96,689.81 | 51.60 |
| 148 | Dasari Lakshmi Narayana | 4920392 | 001 | 48,869.70 | 8.50 |
| 149 | Thadi Mahaveeramalliswara Varma | 4922828 | 001 | 63,044.38 | 11.00 |
| 150 | Nookala Chalapathi | 7366923 | 004 | 2,88,576.99 | 50.00 |
| 151 | Mudunuri Venkata Lakshmi Narayana Raju | 7372678 | 004 | 16,50,267.51 | 291.00 |
| 152 | Sudarshnam Krishna Narasimhacharyulu | 7380494 | 001 | 1,41,927.87 | 25.10 |
| 153 | Gutthula Sai Devi | 7386941 | 001 | 1,44,919.53 | 25.40 |
| 154 | Yalla Nagaraju | 7404500 | 002 | 1,45,634.12 | 25.90 |
| 155 | Kaja Srinivasu | 7416035 | 002 | 1,89,396.78 | 33.90 |
| 156 | Sadanala Durga | 7416538 | 003 | 4,21,009.25 | 76.00 |
| 157 | Thota Dhanameri | 7427752 | 003 | 6,58,555.21 | 114.90 |
| 158 | Nimmakayala Narayanamurty | 7436363 | 002 | 4,32,008.52 | 77.00 |
| 159 | Golagabatthula Rajendra Prasad | 7442051 | 005 | 8,97,736.06 | 159.40 |
| 160 | Bezavada Srinivas | 7446932 | 001 | 1,56,245.47 | 27.80 |
| 161 | Chinthalapudi Nageswararao | 7448900 | 007 | 13,96,529.69 | 246.80 |
| 162 | Panthagada Mangadevi | 7483771 | 001 | 54,261.44 | 9.70 |
| 163 | Nakka Thallamma | 7485699 | 004 | 10,41,715.78 | 188.50 |
| 164 | Moka Durga Bhavani | 7491213 | 002 | 20,44,663.15 | 358.00 |
| 165 | Reddappa Naidu Mopuri | 7492237 | 005 | 14,86,612.30 | 266.80 |
| 166 | Meesala Venkateswara Rao | 7496221 | 001 | 1,33,026.19 | 23.40 |
| 167 | Mandapati Veera Murali Krishna | 7519396 | 002 | 2,61,344.83 | 46.80 |
| 168 | Vanga Govindarao | 7549435 | 001 | 1,63,714.25 | 29.10 |
| 169 | Guthula Nagendra Rao | 7551608 | 002 | 2,62,615.94 | 47.30 |
| 170 | Kancharlapalli Venkata Subbarao | 7556097 | 001 | 6,69,779.26 | 131.30 |
| 171 | Kondabatthula Naga Sirisha | 7556960 | 001 | 3,77,102.62 | 66.00 |
| 172 | Mellam Mani | 7590409 | 001 | 2,45,297.44 | 43.60 |
| 173 | Guthula Ramachandra Rao | 7606361 | 001 | 13,29,940.43 | 235.40 |
| 174 | Sadanala Ranganayakulu | 7615620 | 001 | 3,91,209.48 | 68.20 |
| 175 | Undru Sivaraju | 7627959 | 004 | 3,04,941.96 | 53.20 |
| 176 | Mattaparthi Suneetha Kumari | 7628745 | 003 | 3,98,897.90 | 74.50 |
| 177 | Kola Satish Kumar | 7634464 | 002 | 5,22,860.13 | 90.40 |
| 178 | Seelam Subrahmanyam | 7640023 | 006 | 5,15,270.15 | 90.20 |
| 179 | Ganty Sampath Kumar | 7642229 | 001 | 2,15,995.17 | 38.60 |
| 180 | Bokka Venkata Krishna Rao | 7642776 | 001 | 2,78,525.32 | 49.60 |
| 181 | Yerramsetti Chinna Venkateswararao | 7644483 | 005 | 8,82,425.20 | 155.00 |
| 182 | Jakkampudi Vijaya Manikanta | 7644859 | 002 | 1,05,838.69 | 19.10 |
| 183 | Guthala Venkata Sudheer Babu | 7646138 | 001 | 2,32,696.17 | 41.20 |
| 184 | Ganapathireddy Durga Venkataramana | 7647752 | 002 | 2,45,629.30 | 43.20 |
| 185 | Akula Satyavathi | 7671995 | 001 | 3,72,422.30 | 65.50 |
| 186 | Payasam Venkatesh | 7673818 | 002 | 3,57,441.13 | 62.50 |
| 187 | Kasi Kanaka Kumar | 7679718 | 001 | 85,674.47 | 15.00 |
| 188 | Gollapalli Pavan Kumar | 7680336 | 001 | 2,05,728.52 | 36.70 |
| 189 | Pabbineedi Venkata Rao | 7681751 | 003 | 11,39,411.22 | 200.80 |
| 190 | Vasamsetti Durga Prasad | 7686385 | 002 | 13,30,169.40 | 231.20 |
| 191 | Muddana Suresh | 7706855 | 005 | 3,82,825.98 | 66.60 |
| 192 | Rachakonda Venkatarao | 7707230 | 004 | 4,08,240.28 | 73.60 |
| 193 | Villa Veera Venkata Paparao | 7709404 | 001 | 8,30,753.91 | 145.50 |
| 194 | Chitturi Vamsi Krishna | 7713712 | 005 | 19,18,730.12 | 336.60 |
| 195 | Mummidi Krishnaveni | 7736051 | 001 | 68,532.78 | 12.00 |
| 196 | Mortha Bhagya Laxmi | 7738021 | 001 | 71,768.96 | 12.80 |
| 197 | Chodisetti Manikanta | 7747784 | 001 | 36,577.39 | 6.50 |
| 198 | Dhulipudi Rajesh | 7766830 | 003 | 2,99,043.82 | 51.60 |
| 199 | Balabadruni Karthik | 7781920 | 001 | 58,859.36 | 10.30 |
| 200 | Nalla Pundarikakshudu | 7818778 | 002 | 5,13,933.10 | 93.10 |
| 201 | Revu Madhu | 7820083 | 001 | 2,28,735.14 | 40.20 |
| 202 | Devarapalli Lovaraju | 7827572 | 001 | 6,90,947.54 | 122.90 |
| 203 | Polisetti Naga Satyanarayana | 7831364 | 002 | 5,00,664.15 | 88.10 |
| 204 | Talatam Venkata Ramana | 7841595 | 007 | 22,95,151.19 | 407.80 |
| 205 | Tummalapalli Satya Vani | 7846665 | 003 | 23,48,380.90 | 421.40 |
| 206 | Kundeti Sathyavathi | 7847550 | 001 | 1,25,925.21 | 22.20 |
| 207 | Pennada Shesharatnam | 7853545 | 001 | 4,09,431.06 | 72.00 |
| 208 | Nandikolla Chandra Kiran | 7867087 | 004 | 3,00,263.89 | 53.40 |
| 209 | Teki Balasai Prasanna | 7879808 | 002 | 3,16,123.89 | 57.60 |
| 210 | Malladi Veeraveni | 7895329 | 002 | 8,66,342.76 | 155.20 |
| 211 | Chilla Srinivasaarao | 7901374 | 002 | 4,24,393.56 | 76.70 |
| 212 | Jampana Lakshmi Deepa | 7924500 | 002 | 5,49,757.43 | 95.20 |
| 213 | Rekadi Manibabu | 7925825 | 003 | 9,44,869.57 | 166.90 |
| 214 | Kanakam Veera Venkata Manikanta | 7949328 | 001 | 2,00,482.30 | 35.00 |
| 215 | Mattaparthi Haritha Ratna Kumari | 7956725 | 003 | 4,90,125.87 | 85.60 |
| 216 | Dodda Jayavenkata Ramana | 7962643 | 004 | 4,47,295.78 | 77.50 |
| 217 | Undrajavarapu Lovasravani | 7972780 | 002 | 7,23,804.81 | 127.70 |
| 218 | Koppisetti Satya Sri Rama Durgarao | 7973341 | 004 | 4,12,865.72 | 74.00 |
| 219 | Medisetti Yassaswi | 7974984 | 003 | 3,12,331.29 | 55.90 |
| 220 | Dangeti Mangayamma | 7976144 | 002 | 4,69,340.77 | 83.70 |
| 221 | Kamadi Jayaramakrishana | 7980629 | 001 | 10,99,766.24 | 195.10 |
| 222 | Galidevara Satish | 7981342 | 004 | 12,78,232.58 | 223.00 |
| 223 | Yadla Venkateswararao | 7994598 | 002 | 1,77,837.21 | 31.20 |
| 224 | Koppadi Vara Ganesh | 7995785 | 002 | 2,84,959.87 | 50.40 |
| 225 | Malladi Laxminarayana Raju | 7996282 | 001 | 1,73,766.90 | 30.60 |
| 226 | Chilakala Arun Sai | 7997155 | 001 | 4,73,307.29 | 83.30 |
| 227 | Goda Ramadevi | 7997195 | 002 | 1,19,970.24 | 21.40 |
| 228 | Ganasala Durga Venkata Sai | 7997788 | 001 | 4,41,510.49 | 77.70 |
| 229 | Palivela Ramesh | 8101946 | 001 | 2,18,913.49 | 39.00 |
| 230 | Dhulipudi Lalitha Devi | 8105693 | 001 | 15,05,290.23 | 263.50 |
| | BRANCH NAME : SRIKAKULAM | | | | |
| 231 | Magatapalli Venkata Sita Samba Murthy | 4346803 | 003 | 21,60,581.35 | 372.90 |
| 232 | Polumuru Venkataramana | 4407622 | 002 | 6,57,602.98 | 118.15 |
| 233 | Guttu Divya | 4436719 | 003 | 3,80,861.53 | 74.70 |
| 234 | Tungana Janakamma | 4451175 | 001 | 92,097.04 | 16.30 |
| 235 | Thummarada Bharathi | 4501554 | 004 | 6,98,259.26 | 126.45 |
| 236 | Simhadri Sankara Rao | 4509495 | 001 | 1,28,569.50 | 25.10 |
| 237 | Vysyaraju Krishnam Raju | 4541093 | 001 | 1,64,585.28 | 28.60 |
| 238 | G Santosh Kumar | 4545673 | 001 | 2,43,791.89 | 44.50 |
| 239 | Bantupalli Trinadha | 4563088 | 001 | 37,279.78 | 8.70 |
| 240 | Baratam Srinivasa Rao | 4587772 | 002 | 6,95,206.26 | 132.35 |
| 241 | Sativada Punnayya | 4597751 | 004 | 8,83,358.31 | 162.05 |
| 242 | Dhavala Sandhyarani | 4628442 | 002 | 8,00,019.10 | 148.60 |
| 243 | Dhavala Vijayamohan | 4628874 | 001 | 3,49,705.27 | 65.70 |
| 244 | Sampatirao Sanyasirao | 4642373 | 002 | 5,81,298.83 | 102.50 |
| 245 | Saripalli Ramana | 4658532 | 001 | 2,95,910.69 | 52.10 |
| 246 | Badithamani Mohanarao | 4658546 | 003 | 2,79,585.28 | 49.45 |
| 247 | Nimmada Indhu | 4684264 | 002 | 4,95,611.85 | 92.60 |
| 248 | Panchireddy Pavan Kumar | 4724169 | 003 | 5,62,015.13 | 103.50 |
| 249 | Kuppili Venkata Sivakumar | 4796751 | 001 | 48,193.98 | 9.15 |
| 250 | Kilugu Nagesh | 4805203 | 001 | 59,499.83 | 11.45 |
| 251 | Nagaraju Satish | 4825331 | 001 | 15,30,165.73 | 291.29 |
| 252 | Simusuru Rambabu | 4831897 | 001 | 84,796.94 | 15.30 |
| 253 | Paidi Mahesh | 4868095 | 001 | 2,14,663.51 | 39.90 |
| 254 | Vyda Revathi | 4898506 | 001 | 88,449.84 | 17.50 |
| 255 | Ippili Rambabu | 4907154 | 001 | 1,32,363.21 | 23.60 |
| 256 | Yenni Suneetha | 4910764 | 001 | 1,21,138.19 | 21.00 |
| 257 | Seepana Sekhar Rao | 4911847 | 001 | 1,23,817.46 | 22.60 |
| 258 | Sadhu Manikanta | 4916174 | 001 | 65,898.02 | 11.45 |
| 259 | Byri Jagan Mohana Rao | 4921162 | 001 | 1,34,707.00 | 24.60 |
| 260 | Kalli Vasu | 4921182 | 001 | 94,720.52 | 17.60 |
| 261 | Nallabariki Kameswara Rao | 4924030 | 001 | 49,242.09 | 9.20 |
| 262 | Kuna Syamalarao | 4926721 | 001 | 2,11,533.83 | 37.00 |
| 263 | Gajula Annaji Rao | 7381127 | 001 | 1,10,557.56 | 21.25 |
| 264 | Pilaka Ganesh | 7484035 | 001 | 2,59,806.77 | 47.60 |
| 265 | Nanduri Radha Seshu Kumari | 7563066 | 003 | 5,44,829.87 | 97.45 |
| 266 | Pappu Sujatha | 7633024 | 004 | 3,79,949.16 | 77.80 |
| 267 | Pedada Lakshmana Rao | 7681330 | 001 | 4,41,264.96 | 79.35 |
| 268 | Yenni Ranga Rao | 7723253 | 001 | 5,58,457.04 | 103.60 |
| 269 | Kurakula Rama | 7809960 | 002 | 6,73,235.31 | 119.80 |
| 270 | Barri Rambabu | 7834286 | 003 | 7,24,107.35 | 127.15 |
| 271 | Sativilli Rukhmini | 7839410 | 001 | 5,43,457.54 | 101.15 |
| 272 | Soru Sujatha | 7920298 | 001 | 57,346.11 | 10.10 |
| 273 | Kanchu Srinivasrao | 7925529 | 002 | 3,65,673.48 | 70.80 |
| 274 | Badana Kumari | 7962106 | 001 | 7,64,927.29 | 142.80 |
| 275 | Panchireddi Chittibabu | 7964480 | 001 | 18,34,782.98 | 332.00 |
| 276 | Gorle Vijaya Lakshmi | 7972279 | 001 | 5,58,522.25 | 97.30 |
| 277 | Baratam Padma | 7975780 | 004 | 17,81,185.53 | 318.80 |
| 278 | Deergasi Hari Sankara Brahma | 7992271 | 001 | 92,237.63 | 18.00 |
| 279 | Mylapalli Bhargavi | 8101779 | 002 | 1,55,588.52 | 31.25 |
| 280 | Arangi Hemalatha | 8103051 | 001 | 1,59,858.95 | 30.20 |
| | BRANCH NAME : ANNAVARAM | | | | |
| 281 | Arjampudi Srinivasu | 4374844 | 001 | 1,07,441.17 | 19.10 |
| 282 | Kondi Veerabhdrarao | 4421758 | 001 | 74,389.26 | 13.30 |
| 283 | Inumarthy John | 4461217 | 005 | 7,30,038.89 | 141.80 |
| 284 | Arjuna Tiparani | 4546594 | 012 | 4,51,878.19 | 95.70 |
| 285 | Ratnam Palivela | 4556626 | 002 | 1,57,197.72 | 32.50 |
| 286 | Avinash Vardhan Mallavarapu | 4569832 | 003 | 28,41,180.27 | 493.80 |
| 287 | Vanapalli Nagendra | 4582671 | 009 | 3,22,006.08 | 65.00 |
| 288 | Guddati Nookaraju | 4598039 | 002 | 1,00,321.37 | 18.20 |
| 289 | Boddu Veerababu | 4606142 | 002 | 3,26,239.54 | 58.50 |
| 290 | Buddaala Rajababu | 4614786 | 001 | 91,752.93 | 16.40 |
| 291 | Yaggada Nirmala Kumari | 4627730 | 002 | 59,017.28 | 11.40 |
| 292 | Dopana Satyavathi | 4633719 | 001 | 44,363.94 | 7.90 |
| 293 | Baddi Nagasuri | 4650807 | 001 | 43,356.68 | 9.50 |
| 294 | Pithani Venkata Krishna Mohan | 4720896 | 002 | 1,65,153.23 | 30.30 |
| 295 | Yadala Anantha Lakshmi | 4734890 | 002 | 2,69,394.32 | 47.50 |
| 296 | Pervela Lalitha | 4761316 | 001 | 2,18,242.67 | 40.40 |
| 297 | Penmatsa Jagedeswari | 4769623 | 005 | 5,29,486.23 | 100.20 |
| 298 | Rongali Lakshmikantham | 4798121 | 003 | 2,55,165.74 | 45.80 |
| 299 | Pedapati Sri Rama Sowrya Prasad | 4842439 | 001 | 34,887.04 | 6.20 |
| 300 | Pikki Thatilu | 4895175 | 001 | 2,18,762.16 | 38.90 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://csbegold.auctiontiger.net

ANDHRA PRADESH | 19.01.2025 Sd/- Authorized Officer, CSB Bank

## స్వచ్ఛతలో ప్రతిఒక్కరూ భాగస్వాములే: కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, జనవరి 18 (నినాదం న్యూస్):** 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని శనివారం కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మంత్రి ప్రారంభించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండి రామకృష్ణతో కలిసి మాచవరం బీసీ హాస్టల్ వద్ద మొక్కలు నాటారు. అనంతరం చీపుర్లు చేతబట్టి




రోడ్లను ఊడ్చారు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలలో ప్రత్యేక దర్శన టికెట్ల కోటా షెడ్యూల్ విడుదల


**తిరుమల, జనవరి 18 (నినాదం న్యూస్):** తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఏప్రిల్ నెల కోటాను టీటీడీ శనివారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం జనవరి 18 నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ టికెట్లు పొందిన భక్తులు జనవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని వివరించారు.

**21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం , ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు , ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల ఆర్ధిత సేవా టికెట్లను జనవరి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఏప్రిల్ నెల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని వివరించారు.

**జనవరి 23న అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్లు**

ఏప్రిల్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్ల కోటాను జనవరి 23న ఉదయం 10 గంటలకు , వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు మార్చి నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జనవరి 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల



చేయనుందని తెలిపారు.

**జనవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల**


ఏప్రిల్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జనవరి 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుందని, తిరుమల, తిరుపతిలలో ఏప్రిల్ నెల గదుల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని వివరించారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు కోరారు.

## పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

- సమాచార దుర్వినియోగంపైనా దృష్టి అవసరం

**అమరావతి, జనవరి18(నినాదం న్యూస్):** ఏపీలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు. గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి సేవలు అందించడంతో పాటు, చట్టబద్దత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవ రసాలకు అలంకారం



- హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ

**హైదరాబాద్, జనవరి 18 (నినాదం న్యూస్):** నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చాటారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## తిరుమలలో అపచారాలకు ఎవరిది బాధ్యత

- మాజీ చైర్మన్ భూమన కరుణాకర్

**తిరుపతి, జనవరి18 (నినాదం న్యూస్):** తిరుమల విషయంలో గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి టిటిడికి అండగా ఉండగా జరుగుతున్నది ఏంటని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి విమర్శించారు. శనివారం కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో విజిలెన్స్ నిఘా పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. చంద్రబాబు పాలనలో మద్యం, మాంసం తిరుమలలో పట్టుబడుతున్నాయని ఆరోపించారు. శ్రీవారి ఆలయానికి సమీపంలో గుడ్డు బిర్యాని పట్టుబడింది అంటే టిటిడి వైఫల్యం మరోసారి బుట్టదాఖలైందని ధ్వజమెత్తారు. మారణాయుధాలతో వచ్చినా పట్టించుకోలేని పరిస్థితికి తీసుకువచ్చారని అన్నారు. ఎల్లో మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలు చేశారని ఆరోపించారు. టిడిపి నాయకుల సేవలో టిటిడి చైర్మన్ పనిచేస్తున్నారనీ, భక్తులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తిరుమల కొండపై ఎర్ర చందనాన్ని స్మగ్లింగ్ చేస్తూ 4 సార్లు పట్టుబడ్డారని అన్నారు. 40 సార్లు పట్టుబడకుండా తప్పించుకు తిరిగి ఉంటారు అని చెప్పారు. లడ్డు ప్రసాదం విషయంలో తమపై నింద మోపారనీ, తమపై నేరారోపణలు చేశారని ధ్వజమెత్తారు. వీటన్నిటిపై పవన్ కళ్యాణ్ , చంద్రబాబు ను ప్రశ్నించాలని కరుణాకర రెడ్డి కోరారు.



# మణుగూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి సభలు

- పార్టీలకతీతంగా ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన నేతలు
- పేదలకు అన్నదానం

**మణుగూరు, జనవరి 18( నినాదం న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మణుగూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరులో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని అన్ని పార్టీ ల నుంచి నాయకులు వచ్చి ఎన్టీఆర్ కి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ దేశంలోనే గొప్ప నాయకుడని మానతవాదని ఆయన చేసిన సంస్కరణలు, దేశంలో శిరస్థాయిగా ఉంటాయని వారు పేర్కొన్నారు. దేశంలో పురాతన కాలం నుంచి ఉన్న వ్యవస్థలు అన్నిటిని రూపుమాపిన మహానుభావుడు ఎన్టీ రామారావు అని వారు పేర్కొన్నారు. పటేళ్లు పట్వారి వ్యవస్థ ను రూపుమాపి ప్రజల వద్ద పాలన తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వాళ్ళ అభివర్ణించారు. పేదలు పడుతున్న బాధలు కష్టాలను గ్రహించి ప్రజాపాలనని ప్రజల వద్ద తీసుకువచ్చింది కూడా ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. దేశంలో ఎంతోకాలంగా కొనసాగుతున్న భూస్వామ్య పెత్తనం దారి వ్యవస్థలకు స్వస్తిబలికి ప్రజల చేతిలో అధికారం అనే నినాదంతో, ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అని వారు పేర్కొన్నారు. జిల్లాలను మండలాలుగా



విభజించి మండలాల్లో తాసిల్దారులను నియమించి గ్రామ పరిపాలన అధికారులు కూడా నియమించి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డ మహెూన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని వారు పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను కట్టడి చేసిన వ్యక్తి కూడా ఎన్టీఆర్ అని వారన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సగభాగం పురుషుడితో సమానంగా మహిళలు కూడా ఆస్తి హక్కు చట్టాన్ని తెచ్చిన వ్యక్తి కూడా ఎన్టీఆర్ అని వారు అన్నారు. పెత్తందారి వ్యవస్థకు స్వస్తిబలికి ప్రజల వద్ద పాలన ప్రజా పాలన పేరుతో ఈ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడ్డారని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పేదల కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకం కూడా ఆయనే రూపకల్పన చేయటం జరిగిందని వారన్నారు. బియ్యం పథకంతో రాష్ట్రంలో అన్ని రాష్ట్రాలు కూడా ఈ పథకాలను అమలు చేస్తూ పాలకులు పేద ప్రజలకు దగ్గర అవడం జరిగిందని వారు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో తెలుగుదేశం పార్టీ రైతు భరోసా రైతు సంక్షేమం కౌలుదారి వ్యవస్థ కు న్యాయం చేసిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని వారు పేర్కొన్నారు. పేద మధ్య తరగతి వర్గాలకు చెందిన వారిని ఆదుకోవడం వాళ్ల పిల్లలకు చదువుల్లో ఫీజులు స్కాలర్షిప్ లాంటి మంజూరు చేసి పేద పిల్లలను కూడా ఆదుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని వారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులకు సకాలంలో విత్తనాలు పురుగుమందులు కొరత లేకుండా చూసి రైతు ప్రభుత్వం గా పేరు పొందిందని వారన్నారు. కుల మతాలు నిరుపేదలు ధనవంతులు అనే భేదాలు లేకుండా డాక్టర్ వీరేశలింగం పంతులు చేసిన సంస్కరణ లు రామారావు ఈ రాష్ట్రంలో అమలు చేసి చూపించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వాసిరెడ్డి చలపతిరావు సమితి సింగారం మాజీ సర్పంచ్ బచ్చల భారతి కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కిరెడ్డి సంజీవరెడ్డి తుడుం దెబ్బ పార్టీకి చెందిన నాయకులు అలెంకోటి, పెద్ద ఎత్తున ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


## తెలుగువారి సత్తా చాటింది ఎన్టీఆరే..

- వర్ధంతి సభలో కూరపాటి



**ఖమ్మం, జనవరి18( నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆకార బావి సెంటర్ లో పెనుగొండ ఉపేందర్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడంజరిగింది అనంతరం గత వంద రోజులుగా కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహకుడు నల్లమల్ల రంజిత ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కూరపాటి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అన్నారు ఆయన చేపట్టిన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు ఆ బాటలోనే ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గ పయనించడం వల్లనే తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి చెరవేగంగా చెందుతుందని తద్వారా తెలుగు రాష్ట్రాలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీని ఎన్టీ రామారావుది మర్చిపోలేరు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గగుత్తా సీతయ్య వడ్డం విజయ్ పెనుగొండ ఉపేందర్ గుండెపిండి నాగేశ్వ రావుసానబోయిన శ్రీనివాస్ గౌడ్ తలపనేని జయరాం నా గండ్ల మురళిమేకల సత్యవతి తాళ్లూరి శ్రీనివాస్ కందిబండ నరసింహారావు బాతరాజు కనకయ్య రాటకొండ అశోక్ ఎస్వీ రమణ తాడిశెట్టి స్వాతి రంగిశెట్టి మంగమ్మ సౌలం లావణ్య వాడపల్లి బిక్షపతి తదితరులు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు

## పట్వారి వ్యవస్థను రద్దుచేసిన ఘనత ఎన్టీఆర్‌దే..



**ఖమ్మం, జనవరి18( నినాదం న్యూస్):** పట్వారి వ్యవస్థను పెత్తందారి వ్యవస్థను పారదోలి ప్రజల వద్దకు ప్రజా సంక్షేమ పరిపాలన ప్రజల వద్దకు తీసుకువచ్చిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు గారు, దళిత బహుజనులు పీడనకు గురువుతున్న టైంలో స్వేచ్ఛ వాయువులు కల్పించిన ఎన్టి రామారావు గారు అందుకే ఈరోజు భూమి మీద భుక్తి మీద సమాజం మీద స్వేచ్ఛ వాతావరణం కల్పించిన స్వర్గీయ ఎన్టీ రామారావు గారు వారికి 29 వ వర్ధంతి సందర్భంగా బి ఆర్ ఎస్ నగర పార్టీ ఆధ్వర్యం లో పార్టీ నాయకులు, కార్పొరేటర్స్ ముందుగా లకారం ట్యాంక్ బండ్ పై స్వర్గియ ఎన్టీఆర్ విగ్రహము వద్ద ' అనంతరం బైపాస్ రోడ్ లోని ఎన్టీఆర్ సర్కిల్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహం వద్ద (ఎన్టీఆర్) నివాళులు అర్పించినారు..

## తెలుగు ప్రజల హృదయ విజేత 'ఎన్‌టీఆర్'

- ఎన్‌టీఆర్ వర్ధంతి సభలో టిడిపి నేత కొత్తపల్లి రామాంజనేయులు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 18( నినాదం న్యూస్):** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేదవర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించి తెలుగు ప్రజల హృదయాలు గెలుచుకున్న విజేత ఎన్‌టి రామారావు అని తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు అన్నారు. నందమూరి తారక రామారావు (ఎన్‌టిఆర్) 29వ వర్ధంతి సందర్భంగా శనివారం చర్ల అంబేద్కర్ సెంటర్‌లోని టిడిపి దిమ్మెవద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు వైట్ కాలర్ పర్సన్స్‌కే పరిమితమైన రాజకీయాన్ని పేదవర్గాలకు అందుబాటులోకి తెచ్చి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల వారిని రాజకీయ రంగంలో ప్రోత్సహించి వారికి కీలకమైన పదవులు ఇచ్చి ప్రజాసేవలో బడుగు బలహీన వర్గాలను భాగస్వాములను చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఆనాడు పేదల ఆకలి తీర్చడం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఒక రూపాయికే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టి జనంతో జేజేలు కొట్టించుకున్న ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అన్నారు. టిడిపి పాలన తర్వాతనే ప్రజలకు పాలక ప్రభుత్వాలపై నమ్మకం కలిగిందని అన్నారు. బలహీన వర్గాలకు భరోసానిచ్చింది ఎన్‌టిఆర్ అన్నారు. తెలుగు ప్రాధాన్యతని, తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పి సినీ, రాజకీయ రంగాలలో ఓ వెలుగు వెలిగిన ఆ మహనీయుడిని తెలుగు ప్రజలు తమ హృదయాలలో పదిలపర్చుకున్నారని అన్నారు. సభ అనంతరం రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చర్ల మండల మాజీ అధ్యక్షులు ఎడారి సత్యనారాయణ, మండల నాయకులు ఎడ్ల సత్తిబాబు, రేగల్ల సుధాకర్, రంగు నరసింహమూర్తి, గాదె సుధాకర్, బేత ప్రసాద్, దొర, సందీప్ పార్టీ కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడంలో డాక్టర్స్ చిత్తశుద్ధితో పనిచేయాలి

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 18 (నినాదం న్యూస్) :** సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గంలో ఉన్న ఏడు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు ప్రజలకు కావలిసిన చికిత్స, మందులు అందించాలని సూచించారు. అర్బన్ లో బస్తీ దవాఖానాల తీరు పైన ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు. డాక్టర్స్, సిబ్బంది ఉన్నప్పటికీ దావఖనకు వచ్చే రోగులను పట్టించుకోవడం లేదని, మందులు ఇవ్వకుండా రికార్డులో మాత్రం లెక్కలు అధికంగా ఉండటం పై మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో ఓ బస్తీ దవాఖాన తనిఖీ చేసిన అంశాలను గుర్తు చేసారు అటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ వో ను ఆదేశించారు. ప్రైమరి, బస్తీ దావఖానా సెంటర్ల డాక్టర్స్ చిత్త శుద్ధితో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు,పేదలకు అందాల్సిన వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలియజేసారు. డీఎంహెచ్ వో రాజశ్రీ మాట్లాడుతూ ప్రైమరి హెల్త్ సెంటర్‌లో టాయిలెట్స్ మౌలిక సౌకర్యాల ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ వో అంజన, డీఐస్ వో డా. నాగరాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**ఆళ్లపల్లి, జనవరి 18 నినాదం న్యూస్ :** ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండలంలో పర్యటించి ముందస్తుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చుట్టూ కాంపౌండ్ వాల్ అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించి శరవేగంగా పనులు కొనసాగించాలని కోరారు. తదనంతరం తాసిల్దార్ శకుంతల అధ్యక్షతన రైతు వేదికలో 19 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్,3 వికలాంగుల ఆర్థిక భరోసా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పాలనలో రైతులకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, నిరుపేద అట్టడుగున ఉండి బడుగు బలహీన అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందజేస్తుందని వారన్నారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి విడతలవారీగా ప్రభుత్వ పథకాలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, సుతారి కృష్ణ, భరత్,రాము, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, మాజీ సర్పంచ్ గలిగె సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్రకమల, సునీత, వాసం శ్రీకాంత్, శ్రీనాథ్,ఎంపీడీవో శ్రీను, వ్యవసాయ శాఖ ఏవో అనిల్ కుమార్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 18 (నినాదం న్యూస్) :** స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి శారీరక,మానసిక దృఢత్వం పెంపొందించే విదంగా మహనీయుల జయంతి సందర్భంగా ఖేలో భారత్ పేరు తో విద్యార్థి పరిషత్ క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, యువతరం నేడు మారకద్రవ్యలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందని మారకద్రవ్యల మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్ల నుండి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేల క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విదంగా జాతీయ పునర్నిర్మానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## 25న ఆటకావాలా-పాట కావాలా..

**ఖమ్మం, జనవరి18(నినాదం న్యూస్):** మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నందు మెగాస్టార్ చిరంజీవి నటించిన సినిమాల్లోని పాటలు మరియు డాన్సులతో కూడిన కార్యక్రమం' ఆట కావాలా- పాట కావాలా. మెగాస్టార్ చిరంజీవి 156 సినిమాల్లోని 537 పాటలకు గాను 24 వేల సరికొత్త స్టెప్పులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ ప్రముఖ న్యాయవాది జెల్లా లక్ష్మీనారాయణ, కార్యక్రమ అడ్వైజర్ ప్రముఖ రచయిత దర్శకులు కొత్తపల్లి శేషు కలిసి కర పత్రాని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఎస్ వి రమణ, మూడు ఇంటర్నేషనల్ రికార్డ్ హెూల్డర్ వంజా మాలతి నాయుడు, ట్రెడిషనల్ సింగర్ నాగ స్వర్ణ శ్రీ, మెలోడీ క్వీన్ వరంగల్ సంధ్య, ప్రముఖ సింగర్ అండ్ యాంకర్ రామా రావు కావేరి మెగాస్టార్ పాటలతో అలరించనున్నారు. అలాగే మెగాస్టార్ సినిమా ల్లోని పాటలకు రూతులూగించే డాన్సను సంతోష్ డాన్సర్ అకాడమీ బృందం, చిరంజీవి డూప్ డాన్స్ హంగామా నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కమెడియన్ మొగిలి గుణ కర్ తెలిపారు. ప్రత్యేక ప్రదర్శనగా మాస్టర్ గుణ, లహరి ప్రియ నృత్య ప్రదర్శన. కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సలి హెూల్డర్ నాగసాయి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హెూల్డర్ పేరు నవీన్ ప్రముఖ జానపద గాయకుడు కోదాడ నరసింహారావు పాల్గొన్నారు. కావున ప్రేక్షకులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**ఖమ్మం, జనవరి18(నినాదం న్యూస్):** స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇంద్రనగర్ సెంటర్లో మైసమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, తెలుగుదేశం అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు విశేషంగా పాల్గొన్నారు. ఇక్కడ అన్నదాన శిబిరం దగ్గరికి వివిధ పార్టీల నాయకులు హాజరై అన్నగారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలుగు దేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, పార్టీ జిల్లా నాయకులు వనమా వాసు, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ లు హాజరైనారు. ఈ కార్యక్రమం లో గడిపుడి వెంకటేశ్వర్లు, రాయల్ కోటీశ్వర రావు, నాగార్జున శ్రీనివాస్, మళ్ళెంపాటి అప్పారావు, వద్దే విజయ్, గుడిపూడి నాగేశ్వరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, సిహెచ్ రాజేశ్వరి, కమతం సురేష్, మల్లెమ్పాటి లహరిన్, నల్లమోతు సత్యనారాయణ, పద్మ నాబుల నారాయణ రావు దొడ్డ కృష్ణారావు, తూము రాధాకృష్ణ, రాయల రమేష్, జట్ల శ్రీను, చావా రామారావు, చావా అజయ్ వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇండ్ల స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారులకు ఒకేసారి రూ.ఐదు లక్షలు ఇవ్వాలి


- రేషన్‌కార్డుల సమస్యలపై 22న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




**ఖమ్మం, జనవరి18 (నినాదం న్యూస్):** ఖమ్మం నగరంలోని ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు ఆచరణకు నోచుకోవడం లేదని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం ఆరోపించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన పేరుతో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారని, దీంతో పాటు ఆన్లైన్లలో కూడా ప్రజలు ధరఖాస్తులు చేసుకున్నారని, కాని ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డుల సర్వే చేస్తున్నారని ఇది సరికాదన్నారు. రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ జబ్బార్, ఎస్కె మీరా సాహెబ్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, వన్ టౌన్ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, టూ టౌన్ కార్యదర్శి బాడపట్ల సుదర్శన్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను , అర్బన్ మండల కార్యదర్శి బత్తుల ఉపేందర్, నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం ఎన్టీఆర్

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్ల



**ఖమ్మం, జనవరి18 (నినాదం న్యూస్):** రాజకీయాల్లో నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం ఎన్టీఆర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు స్వర్గీయ రామారావు ని రాజకీయాలలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహానుభావుడని బడుగు బలహీనవర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప సంస్కర్త అని అటువంటి మహానాయకుడు మన తెలుగువాడు కావటం మనందరి అదృష్టమని అటువంటి నాయకుని పైన కూడా ఈ రోజుల్లో ఉన్న నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని ఎంఐఎం ఎమ్మెల్యేగా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ గతంలో ఒక సందర్భంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఘాటును తొలగిస్తామని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ సందర్భంలో భారతీయ జనతా పార్టీ స్పందిస్తూ ఎన్టీఆర్ ఘాటును తొలగించే ప్రయత్నం చేసినట్లయితే దారుసలామును కూల్చివేస్తామని బండి సంజయ్ గారు చెప్పినటువంటి వ్యాఖ్యలు గుర్తు చేశారు, అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే గా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఘాటును తొలగించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం చూస్తా ఉంటే కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు ఇది ఒక నిదర్శనంగా ఉందని మహనీయులపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ఆలోచించి మాట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు ధనాకుల వెంకటనారాయణ యాదవ్, జిల్లా నాయకులు భద్రం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ యాదవ్, ఎడ్యుకేషన్ సెల్ జిల్లా కన్వీనర్ ఆచంటి కోటేశ్వరరావు, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్,ఖమ్మం త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్, ఖమ్మం అర్బన్ టౌన్ ప్రధాన కార్యదర్శి వల్లాల రమేష్, జిల్లా నాయకులు అనగాని రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పలిమెల పర్యటన



**భూపాలపల్లి, జనవరి 18 (నినాదం న్యూస్):** జయశంకర్భ భూపాలపల్లి పలిమేల మండలం ను శనివారం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పలిమెల మండలంలో సందర్శించి ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు తదనంతరం పిహెచ్సి నిర్మాణం పనులను మరియు పలిమేల గ్రామపంచాయతీ నిర్మాణం అంగన్వాడి సెంటర్ల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఆ తర్వాత సర్వాయి పేట గ్రామపంచాయతీకి సందర్శించి తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రతిష్టాత్మకమైన పథకాలు అయినా రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ డి ఈ సాయిల్ ఏ ఈ రవీందర్ ఎంపీ ఓ ప్రకాష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు డి శ్రీధర్ మరియు డి రాంబాబు పాల్గొన్నారు

## పేద క్రీడాకారులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన దొంతి అవియుక్త్ రెడ్డి



**నర్సంపేట, జనవరి 18 (నినాదం న్యూస్):** నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామానికి చెందిన మొ గిలి పవన్, గడ్డం వెంకటేష్ లు 38 నేషనల్ గేమ్స్ ఉత్తరఖాండ్ నెట్ బాల్ కు సెలక్ట్ కావడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకె ళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన ఏమ్మెల్యే మాధవరెడ్డి తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తు ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.పవన్, వెంకటేష్ లు దొంతి అవియుక్త్ రెడ్డి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన డిగ్రీ కళాశాల భూమిని సందర్శించిన ఆర్డీఓ



**నర్సంపేట, జనవరి 18 (నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణలోని వల్లబ్ నగర్ లో 18 ఎకరాలలో విస్తీర్ణంలో ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఉంది. గత కొద్ది రోజుల క్రితం సంక్రాంతి సెలవులలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీ సహాయంతో కళాశాల స్థలం చదును చేయ డం జరిగింది. ఈ విషయం అధికారుల దృష్టికి విద్యార్థి సంఘాలు తీసుకెళ్లడం జరిగింది. దీంతో స్పందించిన అధికారుల బృందం ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ డిగ్రీ కళాశాల స్థలాన్ని శనివారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ ఉమారాణి మాట్లాడుతూ కళాశాల స్థలం చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేస్తామని, ఆక్రమణ కు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**కళాశాల స్థలాన్ని కాపాడాలి...**

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని ఏబీఎస్ఎఫ్, బీఆర్ఎస్వి, ఎంఎస్ ఎఫ్, పీడీఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చెప్పట్టింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బోట్ల నరేష్, సదిరం వినయ్, మహేందర్, చింతం సిద్ధూ, దేవోజు హేమంత్ లు మాట్లాడుతూ డివిజన్ లోని ఎంతో మంది విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసి ఉన్నత్తులుగా తీర్చి దిద్దే కళాశాల స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు**



**ములుగు ప్రతినిధి. (నినాదం న్యూస్):** మేడారం మినీ జాతర సందర్భంగా ఈ నెల 25 నుంచి జాతర ముగిసే వరకు ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటుచేసి భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మేడారం సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ఏర్పాట్లపై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఫార్మసిస్టులు సీనియర్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరలో ముందస్తుగా ,ఈనెల 25 తేదీ నుండి జాతర చివరి వరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, దానికనుగుణంగా డాక్టర్లను ఫార్మసిస్టులను ,ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలను డిప్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. మినీ జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముందస్తుగా ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందని, ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. జాతరలో వైద్య ఆరోగ్య శాఖ ప్రజాసేవలో ముందు వరుసలో ఉండేటట్లు కృషి చేయాలని వైద్యులకు ఫార్మసిస్టులకు సూచించారు. జాతరకు ముందస్తుగా మందుల నిల్వలను, సర్జికల్ పరికరాలను చూసుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టాలని వైద్య అధికారులకు ఫార్మసిస్టులకు సూచించారు. రోగులకు సేవలు నిమిత్త పడకలను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ఐటిడిఏ డిప్యూటీ డిఎంఎన్ హెచ్ ఓ డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్ డాక్టర్, చంద్రకాంత్, ఇన్చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎన్ సి డి కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ గణేష్ ,ఎన్ హెచ్ ఎం అకౌంట్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

## అనుక్షణం నినాదం ప్రజల పక్షం

**-కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మర్రి సంతోష్**



**కోదాడ/అనంతగిరి, జనవరి 18 (నినాదం న్యూస్):** అనుక్షణం నినాదం దినపత్రిక ప్రజల పక్షంగా నిలుస్తుందని కాంగ్రెస్ యువ నాయకులు మర్రి సంతోష్,గాదె రామారావు, ఉయ్యాల వీరయ్య గౌడ్ అన్నా రు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో శని వారం నినాదం దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ వారు ఆవిష్కరించారు. అనతి కాలంలోనే అనంతగిరి మండల ప్రజల అభిమానం నినాదం పత్రిక చూరగొన్నది అని కొనియాడారు. ప్రతి సమస్యపై నినాదం పత్రిక యాజమాన్యం, రిపోర్టర్లు స్పందిస్తారని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని భవిష్యత్తులో పత్రిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. పత్రికకు అన్ని విధాలుగా సపోర్టును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నినాదం పత్రిక కోదాడ ఇంచార్జ్ కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్ ఉన్నారు.

## అధికారం అడ్డుపెట్టుకొని సెటిల్మెంట్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు



**నర్సంపేట, జనవరి 18(నినాదం న్యూస్ ):** అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఆరాచకాలకు, అడ్డగోలు సెటిల్మెంట్లకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంగా నర్సంపేట పట్టణములో అధికార పార్టీకి చెందిన చోట మోటా నాయకులు వ్యాపార, వాణిజ్య, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అధికారులను అదుపులో పెట్టుకొని ఫిర్యాదులు చేస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. నర్సంపేట పట్టణం లోని మాదన్నపేట రోడ్డు మల్లంపల్లి రోడ్డు ప్రాంతమంతా 111 సర్వే నెంబరు లో సుమారు 2800 వందల ఎకరాల విస్తీర్ణంలో గత 40 సంవత్సరాల కాలం నుండి ప్రజలు ఇండ్లు నిర్మాణం చేసుకొని వాణిజ్య వ్యాపారాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.వీరికి రక్షణ కల్పించేది పోయి కంచె చేను మేసిన విధంగా ఇటీవల కాలంలో ఏకపక్షంగా ఒక చిరు వ్యాపారి ఇంటిపైన ,వ్యాపార సంస్థల పైన ఫిర్యాదులు చేసి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకునిగా చలామణి అవుతున్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడే 2024- 25 సంవత్సరంలో మల్లంపల్లి రోడ్డు కు ఏజెన్సీ ప్రాంతమైన రాజుపేట శివారులో 117/1/15%దీ% లో రెండెకరాల స్థలాన్ని కొనుగోలు చేసి అక్రమంగా వెంచర్ చేసి అమ్మకాలు చేస్తున్నాడని ఆరోపించారు.ఇటీవల కాలంలో నెక్కొండ రోడ్డులో అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ వేసి ప్లాట్లు క్రయవిక్రయాలు జరిగి సంవత్సరాలు గడిచిన తర్వాత అధికారంలోకి రాగానే అధికారులను బెదిరించి వెంచర్ లోపలికి పోకుండా దారి మూత వేసి ట్రెంచ్ తీపియటంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం కొద్ది రోజుల్లో ముగిస్తుందని తెలిసి పట్టణంలో కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఇండ్ల యాజమాన్యాల దగ్గరకు వెళ్లి మున్సిపల్ పర్మిషన్ లేవని, గతంలో ఏర్పాటైన వెంచర్ల దగ్గరికి వెళ్లి పర్మిషన్లు లేవని బెదిరింపులకు గురి చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలు నర్సంపేట పట్టణంలో అనేకం ఉన్నాయని ఆరోపణ చేశారు. నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం మాజీ శాసనసభ్యులు ఎనిమిది కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ డివైడర్ల పనులు చేశారని అర్బన్ మిషన్ భగీరథ ప్రాజెక్టు కింద 32 కోట్ల తో 40 లక్షల లీటర్ల నీటి కెపాసిటీ గల కొత్త వాటర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టారని వివరించారు. వరంగల్ రోడ్డు జంక్షన్, పాకాల రోడ్ జంక్షన్ అభివృద్ధి చేశారని జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల, 18 రకాల ఉచిత టెస్టులకి డయాగ్న స్టెంటరు ,డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ లాంటి సౌకర్యాలు చేసిన అభివృద్ధి కళ్ళకు అగుపడుతలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో భాగంగా ఆడిటోరియం ,వెజ్ మార్కెట్, నాన్ వెజ్ మార్కెట్ పనులు 90% నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని మిగతా పనులు 24 వార్డుల్లో మిషన్ భగీరథ పనులు జరుగుతున్న క్రమంలో ధ్వంసమైన రోడ్ల నిర్మాణానికి, సైడ్ కాలువల నిర్మాణ కోసం టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయ లు తీసుకొచ్చిన విషయాన్ని మరిచి పోయారా న్నారు.నర్సంపేట పట్టణంలో సైడు డ్రైనేజీల నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెపితే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వాస్తవాలు ఎప్పటికైనా ప్రజలకు అర్థమయితాయని మేమే నిధులు పట్టుకొచ్చి పనులు చేపడుతున్నామని గొప్పలు చెప్పడం కాదని మా మున్సిపల్ పాలకవర్గంలోని పనుల కోసం మాజీ శాసన సభ్యులు తీర్మానాలు పంపిన పనుల్ని ఈరోజు పట్ట ణంలో పనులు జరుగుతున్నాయని అన్నారు. వెం కటనారాయణ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు కృషి చేయాలి

**• రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంగళ్ రెడ్డి**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టుల కృషి చేయాలని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. వెంగళ్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల నిరంతర రాజకీయ అధ్యయన తరగతులకు వెంగళ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతతత్వ హిందూ రాజ్యాన్ని స్థాపించడం కోసం బిజెపి, ఆర్ఎస్ఎస్ చేపడుతున్న విధానాలను వ్యతిరేకించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలని అన్నారు.ఇందుకోసం దేశంలో ప్రత్యామ్నాయ శక్తులుగా కమ్యూనిస్టులు ఎదగాలని సూచించారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీల పేరిట.. ఆర్థిక వ్యవస్థను కట్టబెట్టడం లాంటివి కేంద్ర ప్రభుత్వం దుందుడుకు చర్యలకు నిదర్శనం అన్నారు.దేశంలో ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరేట్ సంస్థల కనసన్నల్లో రాజకీయాల కొనసాగుతున్నా యన్నారు.దేశ సంపద కొద్ది మంది చేతుల్లో ఉండడం ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరం పెట్టడంలో భాగమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, భాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, రాసమల్ల దీన, మాలోత్ శంకర్ నాయక్, గోకల రాజయ్య, ఇల్లందల రాములు, కొట్టే వెంకటేష్, రమాదేవి, గుంటి రాజేందర్, ధర్మల రామ్మూర్తి, వెంకటరాజం, నిమ్మల మనోహర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## 20లోగా సర్వే పూర్తి చేయాలి

**స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భూపాలపల్లి, జనవరి 18 (నినాదం న్యూస్):** ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి శివారు, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాభితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా ఉద్యోగులకు క్రీడలు

**• పోటీలను ప్రారంభించిన మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డిపురం టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన ఉద్యోగులు, సిబ్బందికి క్రికెట్ పోటీలు నిర్వహించారు. గ్రేటర్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రం నుండి దేశం తరపున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా క్రీడా పాలసీ రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారని అన్నారు. బల్దియా తరపున వివిధ క్రీడాంశాల్లో 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేటర్లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు కూడా పోటీల్లో పాల్గొంటారన్నారు. మహిళా కార్పొరేటర్లకు ఇండోర్ గేమ్స్ ఉంటాయన్నారు. క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ అశ్వినీ తానాజీ కోరారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు.

## మహిళా సాధికారత సాధించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



**చింతపల్లి, జనవరి 18 (నినాదం న్యూస్) :** మహిళా సాధికారత సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం , హాస్పిటాలిటీ, హెూటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన మండల కేంద్రానికి చెందిన జురేబాకు శనివారం ఆయన మండల కేంద్రంలో శిక్షణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయంకృషితో ఎదగడానికి కుట్టు మిషన్లు, అల్లికలు, హెూటల్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై ప్రభుత్వమే నేరుగా శిక్షణ ఇప్పించడమే కాకుండా, ఆర్థిక సహకారం అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. మహిళాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి జహంగీర్, ఎండి రియాజ్ పాషా, ఎస్కే సలీం పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి .ముషవర్, చర్లపల్లి హరిప్రసాద్, ఎండి బురాన్, చోటూ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో హనుమకొండ హంటర్ రోడ్డు న్యూశాయంపేట లో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలిస్తూ ఇంటింటి సర్వే చేపడుతుండగా సర్వే తీరును అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివరాల సేకరణలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలను వెంటనే రిలీజ్ చేయాలి

**- బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరత్వంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ జనవరి 10న వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను నియమించిందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ములుగు మండలంలోని పలు పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి టీచర్లు పడుతున్న ఇబ్బందుల గురించి ముఖాముఖిగా వెళ్ళి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఉన్న ఎమ్మెల్సీ ఏ ఒక్క ఉపాధ్యాయుని గురించి కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో పెండింగ్‌లో మూడు డిఏలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మరో రెండు డిఏలు ఉండడం ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకునే సంఘాలే లేవని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల గోస పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోయారు. భారతీయ జనతా పార్టీ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే తప్పకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. 317 జీవోను రద్దు అయ్యే వరకు ప్రతిక్షణం ప్రభుత్వం మీద పోరాటాలు చేస్తామని అన్నారు. విద్య రంగానికి కేంద్రం ఇస్తున్న నిధులు పక్కదారిని మళ్లించకుండా ప్రతి ఉపాధ్యాయునికి లబ్ధి అయ్యేవిధంగా పనులు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రిటైర్మెంట్ ఉపాధ్యాయులు చీకటి సమ్మయ్య, పురుషోత్తం రెడ్డి, పాపిరెడ్డి, గంట సంజీవరెడ్డి, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రచారి, జిల్లా కార్యదర్శి జిల్లా కౌన్సిల్ నెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నోట నినాదం మాటే

**-టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గింజుపల్లి జగన్**



**కోదాడ/అనంతగిరి, జనవరి18 (నినాదం న్యూస్):** మంచి వార్త కథనాలతో నినాదం పత్రిక ప్రజలకు చేరువతుందని, ప్రతి నోటా నినాదం మాటే వినిపిస్తుందని టిడిపి పార్టీ ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గింజుపల్లి జగన్ అన్నారు. పత్రిక నూతన క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ... అన్ని పార్టీలకు పత్రిక సమ ప్రాధాన్యతను కల్పిస్తుందని వారు పేర్కొన్నారు.

## నేడే వాసవీ క్లబ్

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- సమయపాలన పాటించి సమావేశాన్ని విజయవంతం చేయండి
- వాసవీ క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్




**జమ్మికుంట, జనవరి 18 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం రాధాకృష్ణ కళ్యాణ మండపం (గీతా మందిర్) లో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించ బడుతుందని ఈ కార్యక్ర మానికి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరూ కూడా సమయపాలన పాటించి సమావేశాన్ని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఇల్లందుల కిషోర్ జిల్లా గవర్నర్ హాజరవుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రతి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని మేము అందించే ఆతిధ్యాన్ని స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క వాసవియన్ కృషి చేయాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు జడ్సీలు ఆర్సీలు మాజీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు రానున్నట్లు వారు తెలిపారు.

# రంగస్థల నటుడు కుడికాల ప్రభాకర్‌కు సన్మానం



**జమ్మికుంట, జనవరి 18 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా కళాకారుల సంక్షేమ సమాజాల సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడుగా కుడికాల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఉదయం హైస్కూల్ మైదానం లో ప్రభాకర్ మిత్రులు వాకర్స్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన కుడికాల ప్రభాకర్ సీనియర్ రంగస్థల కళాకారుడుగా జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో అనేక ప్రాంతాలలో వివిధ నాటక ప్రదర్శనలు చేశారు. నాటక రంగం పైన తనకున్న ఆసక్తితో నాటక ప్రదర్శనలు చేస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. సన్మానించిన వారిలో గోలి శ్రీనివాస్ , క్యాస ఉపేందర్, కొలిపాక శ్రీనివాస్ , ఆకుల సదానందం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తిరునగరి రమేష్, మార్త రవీందర్, బొడిగ మల్లయ్య, వేల్పుల ప్రభాకర్, పంజాల శ్రీధర్ , మనోహర్ , సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నేషనల్ క్రికెట్ ప్లేయర్ ప్రభాస్‌కి సన్మానం




**జమ్మికుంట, జనవరి 18 (నినాదం న్యూస్):** నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన రోజువారీ కూలి పనులు చేసుకునే సముద్రాల రాములు, స్వరూప దంపతుల కుమారుడు సముద్రాల ప్రభాస్ అండర్ 19 నేషనల్ క్రికెట్ టీమ్ లో సెలక్ట్ అయి 2025 జనవరి 8,9 తేదీలలో లక్నోలో జరిగిన నేషనల్ క్రికెట్ జట్టు లో పాల్గొని రన్నర్ అప్ గా నిలిచిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుజురాబాద్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాల, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్న వయస్సు లోనే ప్రభాస్ నేషనల్ క్రికెట్ టీమ్ తరుపున ఆడటం గర్వకారణమని భవిష్యత్ లో ఇంకా ఎన్నో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ రాష్ట్ర చైర్మన్ తిప్పారపు సంపత్, హుజురాబాద్ పట్టణ బిఆర్ స్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, ఎం ఎస్ పి జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బిఆర్ స్ నాయకులు మొలుగూరి ప్రభాకర్, అంబేద్కర్ జయంతి కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర శ్రీధర్, ఎర్ర నాగరాజు, మానవ వికాస వేదిక రాష్ట్ర నాయకులు రొంటాల బుచ్చయ్య, ఎంఈఎఫ్ నాయకులు కలవల మల్లయ్య, ఇల్లందుల రమేష్, పిట్టల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్):** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి లయన్ చింతల కిషన్ పటేల్, ఎంజేఫ్ జోన్ చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఎంజేఫ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి లో శనివారం రోజున కరీంనగర్ పట్టణం సాయి నగర్ కు చెందిన ముస్త్యాల చంద్రమౌళి, లకు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో నేటి రోజు వరకు 147 ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది మరియు పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది కంటి శాస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాంరెడ్డి నరసింహారెడ్డి ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఇందుకు సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# వైకుంఠధామం పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, జనవరి 18 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో వైకుంఠధామం పనులను శనివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు .అనంతరం పెద్దంపల్లికి వెళ్లే మూల మలుపు వద్ద రోడ్డుకి ఇరువైపుల పెరిగిన చెట్ల వల్ల వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని దగ్గరుండి రోడ్డు కన్పించేలా చెట్లను పరిసరాలను తొలగించి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేశారు .ఈ కార్యక్రమంలోజమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తోపాటు స్థానిక కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ,కౌన్సిలర్ గాజుల భాస్కర్ మాజీ ఎం పీ పి మమతా-దుర్గాప్రసాద్ ,పర్లపల్లి రమేశ్ ,నిమ్మల శంకర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

- పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేయాలి
- కార్యక్రమాల నిర్వహణకు క్యాలెండర్ రూపొందించాలి
- పాఠశాలలో విటమిన్ గార్డెన్ తప్పనిసరి
- ఎంఈవోల సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్ ):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని, అందుకు ఏ సౌకర్యాలు కావాలన్నా సమకూరుస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మండల విద్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలు, హాస్టళ్లను తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మతులను ఎప్పటికప్పుడు చేయిస్తూ విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. హాస్టళ్ళను తనిఖీ చేస్తూ తనిఖీ రిపోర్ట్ ప్రతినెలా సమర్పించాలన్నారు.ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పరిశుభ్రత నేర్పిస్తూ భోజనం వృధా చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తరగతుల వారీగా బ్యాడ్జీలు అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో విటమిన్ గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ సూచనలతో ఎకో క్లబ్, కాన్సియస్ క్లబ్, ప్రహరీ క్లబ్ ల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలతో క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలను అన్ని స్కూళ్లలో నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్పులకు తీసుకెళ్లాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులకు తీసుకెళ్తే వాళ్లకు ఎంతో జ్ఞానం, అనుభవం వస్తుందన్నారు.స్నేహితలో భాగంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై, కెరియర్ ఆప్షన్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జెన్య ఫౌండేషన్ అందించిన సైన్స్ కిట్లను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు అన్ని అంశాలు నేర్పించాలన్నారు.ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ పొందిన విద్యార్థులతో పండుగలకు అనుగుణంగా సామాగ్రి తయారు చేసి ప్రదర్శన నిర్వహించాలన్నారు. ఇందులో సంబంధిత ఉపాధ్యాయులను భాగస్వాముల్ని చేయాలన్నారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కృష్ణస్వామి, ఎంఈఓలు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

- అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్ ):** తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఉన్న అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధి పనులపై మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి టౌన్‌షిప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అంగారిక టౌన్‌షిప్‌లో 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ప్రాథమిక మౌలిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. భగీరథ పైప్‌లైన్ రోడ్డు మధ్యలో విస్తరించినందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు.సుందరీకరణపై ఎమ్మెల్యే దృష్ట అంగారిక టౌన్‌షిప్‌ను సుందరీక రించడంలో భాగంగా రోడ్ల మధ్య డివైడర్ల ఏర్పాటు చేసి, పూల మొక్కల నాటకం చేపట్టాలని సూచించారు. ప్రజల కోసం ఆకర్షణీహంగా తీర్చిదిద్దడమే కాకుండా శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ చర్యలు అత్యంత అవసరమని అధికారులకు గుర్తు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, అంగారిక టౌన్‌షిప్ వాసుల సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, ప్రతి పనిని సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మా బాధ్యత, అని తెలిపారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, దావు సంపత్ రెడ్డి, పోలు రాము, మాచర్ల శ్రీనివాస్, సాధిక్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్):** స్థానిక పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మామిండ్ల చెగువీర ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఇన్స్పైర్ మనక్ సైన్స్ అవార్డు ఎగ్జిబిషన్ కు ఎంపికవగా, జిల్లాపాలనాధికారి పమేలా సత్పతి కలెక్టర్ కార్యాలయం లో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా పాలానాధికారి గారు జాతీయస్థాయిలో జరిగే పోటీలలో కూడా మంచి ప్రదర్శన కనబరిచాలని విద్యార్థి కి తెలిపారు. త్వరలో జరగనున్న ఇన్స్పైర్ అవార్డు మనక్ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌ను న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తుంది. పారమిత పాఠశాల జాతీయస్థాయిలో వరుసగా నాల్గవసారి ఇన్స్పైర్ అవార్డు కు ఎంపికవడం విశేషం.ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని చేగువీర, అతని గైడ్ లలిత్ మోహన్ సాహు ని పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో పార్లమెంట్ కమిటీ నగర కమిటీ ఆధ్వర్యంలో నగర మాజీ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్ చిత్రపటానీకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అన్న గత స్మృతులను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రొడ్డ శ్రీధర్ మాట్లాడుతూ, మరణం లేని మహా నాయకుడు ఎన్టీఆర్ అని, వారి చల్లని దీవెనలు కార్యకర్తలకు ఎప్పుడు ఉండాలని, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలల వ్యాపింప చేసిన గొప్ప నాయకుడని కొనియడారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ కళ్యాడపు ఆగయ్య, నగర మాజీ అధ్యక్షుడు రొడ్డ శ్రీధర్, పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి నాగుల బాల గౌడ్, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, ఐటీడీపీ ఎర్రవెల్లి రవీందర్,, యువత వినీత్, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు తాడికొండ శేఖర్, సాయిల్ల రాజ మల్లయ్య, సాధవేని ప్రభాకర్, నరేంద్ర దత్తు, ఇట్టి మల్లేశం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదల భూముల అన్యక్రాంతంపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



**జమ్మికుంట, జనవరి 18 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం కోరపల్లి ,వెంకటేశ్వర పల్లె గ్రామంలోని పేద దళితుల భూమి అన్యాయంగా అక్రమంగా గతంలోని సాధాబైనామా ధరణి వచ్చిన క్రమంలో అక్రమంగా 13 బి లు సృష్టించి దాదాపు 20 నుండి 30 ఎకరాల భూమిని బోయిని సమ్మయ్య అనే వ్యక్తి తాను 20 సంవత్సరాలు నుండి ఇదే పనిగా పెట్టుకొని పేదల భూములను వారి తెలియకుండా 13 బీ లు తయారుచేసి ఇన్ని రోజులు ఈ అక్రమ పట్టాల ద్వారా రైతుబంధు పొందుతూ ఇదే భూములను రియల్ ఎస్టేట్లో వ్యాపారులకు అమ్మే పనిగా పెట్టుకొని పేద దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు .కోరపల్లి వెంకటేశ్వర పల్లెలోని దళితులు కాయ కష్టం చేసి గతంలో దొరలు భూస్వాముల దగ్గర నుండి కొనుగోలు చేసి వీళ్ళు పట్టా ఎలా చేసుకోవాలో తెలియక కేవలం భూమి పై పంట పండించుకొని జీవనం కొనసాగిస్తున్నారు .బోయిన సమ్మయ్యకోరపల్లి సర్పంచ్ గా ఉన్న సమయంలో తన యొక్క అధికారాన్ని అడ్డుపెట్టుకొని తాను తెలివిగా అధికారులను మచ్చిక చేసుకుని గతంలో ఏవైతే వ్యవసాయ భూములు ఆన్లైన్ కాకుండా పట్టాలు కాకుండా ఉన్నాయో వాటినే తన పనిగా పెట్టుకొని అనేక చోట్ల భూములను తనపై తన కుటుంబ సభ్యులపై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇట్టి భూములను చేతులు మారుస్తూ వ్యవహరిస్తున్నాడని దీని విషయంపై స్థానిక జమ్మికుంట తహసిల్దార్ ఇతని యొక్క భూబాదితులందరూ కలిసి ఒక మెమోరండఇవ్వడం జరిగింది.

# కురుమ సంఘం జిల్లా అడహక్ కమిటీ సభ్యులకు సన్మానం



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా కురుమ సంఘ భవనములో ఉజ్వల పార్కు సమీపమున కరీంనగర్ జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈరల్ల విజయ్ కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశము జరిగినది. ఇట్టి సమావేశములో ఇటీవల కరీంనగర్ జిల్లా అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా కదారి అయిలన్న కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి గా కర్రె రాజు కురుమలు ఏకగ్రీవముగా ఎన్నికైన సంధర్భంగా ఘనంగా బొకే అందించి, శాలువాతో సన్మానించడం జరిగినది. అయిలన్న కురుమ మాట్లాడుతూ, కురుమ ఉద్యోగుల సంఘం, కురుమ సంఘానికి వెన్నెముక లాంటిదన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు చూపెడతా

**-పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా, ఇల్లంతకుంట ముస్తాబాద్, ఎల్లారెడ్డి పేట మండలంలో పట్టభద్రులతో సమావేశమై ప్రభుత్వాలు పట్టభద్రులను లేనిపోని ఉచిత హామీలు ఇచ్చి నెరవేర్చలేక ఏవో సాకులు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నాయని అన్నారు ముఖ్యంగా పట్టభద్రుల జీవితాలతో ఆటలాడుతున్నారని పట్టబద్రులకు అవసరమైన ఉద్యోగాలు కావచ్చు రిసోర్స్మెంట్ కల్పించడంలో ప్రభుత్వాలు ఎలాంటి ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నాయని అన్నారు ఈరోజు చూసినట్లయితే ప్రభుత్వాలు నెరవేర్చలేని హామీలను ఇచ్చి పట్టభద్రులను ప్రజలను ఓటర్లను అందరిని మోసం చేస్తుందని అన్నారు పట్టభద్రుడు ఇకనైనా ఆలోచన చేసి సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు.ప్రజా సమస్యల పట్ల పట్టబదుల సమస్య పాట అవగాహన ఉన్నటువంటి తనను గెలిపిస్తే పట్టభద్రులకు ప్రతి మండలముకు రిసోర్స్మెంట్ కల్పించే క్లబ్బులను ఏర్పాటు చేసి వాటి ద్వారా పట్టభద్రులకు అవసరమైన గేమ్స్ కావచ్చు మెటీరియల్స్ కావచ్చు ఈ క్లబ్బుల ద్వారా అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. ప్రజా సేవకై వస్తున్నానని సంపాదించిన కోట్లు ఖర్చుపెట్టి కోట్లతో ఓట్లు దండుకోవడానికి రావట్లేదు సేవ చేయడానికి సేవే పరమావధిగా మీ వాడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు పట్టభద్రులు ఆలోచించి ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపితే శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇల్లంతకుంట మండల ట్రస్మ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, కోశాధికారి రమేష్, ట్రస్మా సభ్యులు సురేందర్, శ్రీనివాస్ రెడ్డిలు, శ్రీధర, ముస్తాబాద్ ట్రస్మా అధ్యక్షులు పెద్ది గారి శ్రీని వాస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షునిగా మార్త సతీష్ నియామకం



**కోరుట్ల, నినాదం న్యూస్, (జనవరి 18):** తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోరుట్ల పట్టణానికి చెందిన మార్త సతీష్ ను రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ నియమించారు. యువజన సంఘం ఉపాధ్యక్షులు నియమితులైన సతీష్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సీనియర్ నాయకులు కౌన్సిలర్ నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కవిత, మార్త శివ కూమార్ సతీష్ ను అభినందించారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన సతీష్. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, పద్మశాలి కుల సంఘ అభ్యున్నతిని తన శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## దోబీ అనే పదాన్ని ప్రభుత్వం గెజిట్‌లో చేర్చాలి

**-రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్**



**కరీంనగర్, జనవరి 18(నినాదం న్యూస్):** రజక చాకలి తొలగించి మడేల్,దోబి అనే పేరును గెజిట్ లో చేర్చాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ రాష్ట్ర కమిటీ తో కలిసి రాష్ట్ర బీసీ చైర్మన్ ను కలిసి అనాదిగా ఉన్న చాకలి, రజక అనే పదాన్ని తొలగించాలని దేశంలో ఉన్న దోబీ,మడేల్ అనే పేరుని ప్రభుత్వం గెజిట్ లో చేర్చి రాష్ట్ర ప్రభుత్వానికి తమరి ద్వారా విన్నవిస్తున్నాం.రాష్ట్రంలో ఉన్న రజక సంఘాల నాయకులు అందరి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నామని సమాజంలో పాలనలో ప్రజా బలంగా ప్రాచుర్యం పొందింది.మానవజాతి చరిత సాంస్కృతి నాగరికత నిర్మాణంలో రజకులు బట్టలను శుభ్రపరచడంలో ఇండ్లలో వేట్టి చాకిరి చేయడం. బట్టలు ఉతకడానికి మొదటి శాస్త్రవేత్త రజకుడే మొదటిసారి సబ్బు, సర్పును కనుగొన్నది కూడా రజకుడే చారిత్రక ఆధారాలు ఉన్నాయి అయినా కూడా నేటికీ చాకలి అనే పేరుతో మమ్మల్ని ఇంకా దూషిస్తూనే అవమానిస్తున్నారు. ప్రభుత్వం గెజిట్లో చాకలి రజక వన్ ఆర్ అనేది ఉంది చాకలి తోడుగా దోబిగా దేశంలో ఉన్నట్టుగానే చేర్చాలని కోరారు.

# అలసట, నీరసం, జ్వరం, నొప్పులు
# నిర్లక్ష్యం చేయొద్దు



చాలామంది విపరీతమైన ఒళ్ళు నొప్పులు, నీరసం, జ్వరంతో బాధపడుతున్నారు అయితే సాధారణ జ్వరమని భావించే ఏవేవో మందులు వాడి సమస్య తీవ్రమైన తర్వాత ఆసుపత్రులకు వెళుతున్నారు. అయితే విపరీతమైన ఒళ్ళ నొప్పులు, నీరసం జ్వరంతో బాధపడేవారు. ప్రతిరోజు ఒకే సమయంలో జ్వరం వస్తూ బాధపడేవారు ఆ జ్వరాన్ని అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. కచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకొని అది ఎటువంటి జ్వరమో నిర్ధారించుకున్న తర్వాత వైద్య సేవలు చేయించుకోవాలి. టైఫాయిడ్ తో అనేక అనారోగ్య సమస్యలు ఇక కలుషితమైన ఆహారం కారణంగా కలుషితమైన నీటి కారణంగా చాలామంది టైఫాయిడ్ బారిన పడుతున్నారు. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా వల్ల టైఫాయిడ్ జ్వరం వస్తుంది. ఈ బ్యాక్టీరియా ఆహారం లేదా నీటి ద్వారా కడుపులోకి చేరుతుంది .ఇది ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్ కు కారణమవుతుంది. ఆ తర్వాత అది శరీరంలో రకరకాల ఇబ్బందులకు అనారోగ్యానికి కారణం అవుతుంది.కడుపునొప్పి బాధిస్తుందా? ఇక టైఫాయిడ్ బారిన పడిన వారిలో సాధారణ లక్షణాలలో కడుపునొప్పి ఒకటి. టైఫాయిడ్ బారిన పడినవారు కడుపు నొప్పితో బాధపడతారు. ఇది వారి మొత్తం జీర్ణ ప్రక్రియను పాడుచేస్తుంది. దీంతో ఏం తిన్న తేలికగా జీర్ణం కాక కడుపు ఉబ్బరంగా అనిపిస్తుంది. ఈ నొప్పి నిరంతరం ఇబ్బంది పెడుతుంది. టైఫాయిడ్ తో బాధపడేవారు ఒళ్ళు నొప్పులతో బాధపడతారు. విపరీతంగా కడుపునొప్పి బాధిస్తుంటే అది టైఫాయిడ్ గా గుర్తించాలి. తలనొప్పితో బాధ పడుతున్నారా ? శరీరంలో రోగనిరోధక వ్యవస్థపైన వివిధ శరీర భాగాలపైన టైఫాయిడ్ ప్రభావం ఉంటుంది. తలనొప్పి తో బాధపడుతుంటే టైఫాయిడ్ లక్షణంగా గుర్తించాలి. విపరీతమైన తలనొప్పితో బాధపడే వారు, శరీరం బలహీనంగా మారిన వారు టైఫాయిడ్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నట్టుగా గుర్తించాలి. అంతేకాదు టైఫాయిడ్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు బయట జ్వరం లేనట్టు అనిపించినా, లోలోపల జ్వరం ఉంటుంది. ఈ జ్వరం చాలాకాలం పాటు ఉంటుంది. జ్వరం వల్ల విపరీతమైన అలసట వస్తుంది. కీళ్ళ నొప్పులు, వికారం, వాంతులు అవుతున్నాయా? కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు ఉంటాయి. బయట శరీరాన్ని స్పర్శించినప్పుడు జ్వరం లేనట్టుగా అనిపిస్తుంది కానీ దాని ప్రభావం ఒంటిపైన కచ్చితంగా ఉంటుంది. ఇక వికారము, వాంతులు వంటి లక్షణాలు కూడా టైఫాయిడ్ లో భాగంగానే ఉంటాయని చెబుతున్నారు. దీని కారణంగా శరీరం నిర్జలీకరణం ప్రారంభిస్తుంది. టైఫాయిడ్ లక్షణాలు మరింత తీవ్రంగా మారే అవకాశం కూడా ఉంటుంది. వైడల్ పరీక్ష చేయించుకోవడం ద్వారా టైఫాయిడ్ అని గుర్తిస్తే అది పూర్తిగా తగ్గేవరకు వైద్యుల సూచన మేరకు మందులు వాడుతూ రెస్ట్ తీసుకోవాల్సి ఉంటుంది.

## తుమ్ము ఆపుకుంటున్నారా? ఇది ప్రాణాలకే ముప్పు తెస్తుందని తెలుసా?



తుమ్ములు ఒక సహజ శారీరక ప్రక్రియ. ముక్కు లేదా గొంతులో ఏదైనా చికాకు కలిగినప్పుడు, శరీరం వాటిని బయటకు పంపడానికి తుమ్మును ఉపయోగిస్తుంది. దుమ్ము, ధూళి, పుప్పొడి, సూక్ష్మక్రిములు వంటివి ముక్కులోకి ప్రవేశించినప్పుడు, శరీరం తుమ్ము ద్వారా వాటిని బయటకు నెట్టివేస్తుంది. ఇది మన శరీర రక్షణ వ్యవస్థలో ఒక భాగం. అయితే, చాలా మంది కొన్ని సందర్భాల్లో తుమ్మును ఆపుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇలా తుమ్మును ఆపుకోవడం వల్ల కలిగే నష్టాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. తుమ్ము ఎలా వస్తుంది? తుమ్ము ఒక సంక్లిష్ట ప్రతిచర్య. ఇది మెదడులోని ఒక నిర్దిష్ట కేంద్రం ద్వారా నియంత్రించబడుతుంది. ముక్కులోని సున్నితమైన పొరలు చికాకుకు గురైనప్పుడు, అవి మెదడుకు సంకేతాలను పంపుతాయి. మెదడు వెంటనే శరీరానికి తుమ్ముమని ఆదేశిస్తుంది. దీని ఫలితంగా, ఊపిరితిత్తుల నుండి గాలి వేగంగా ముక్కు, నోటి ద్వారా బయటకు వస్తుంది, చికాకు కలిగించే పదార్థాలను తొలగిస్తుంది. తుమ్మును బలవంతంగా ఆపుకోవడం ఆరోగ్యానికి హానికరం. దీనివల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉంది. తుమ్మును ఆపుకున్నప్పుడు, గాలి ముక్కు నుండి చెవికి యుస్టాచియన్ ట్యూబ్ ద్వారా ప్రయాణించవచ్చు. ఇది చెవిలో ఒత్తిడిని పెంచుతుంది . ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. ముఖ్యంగా మధ్య చెవిలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. తుమ్మును ఆపుకోవడం వల్ల చెవిలో ఒత్తిడి విపరీతంగా పెరిగి కర్ణభేరి పగిలిపోయే అవకాశం ఉంది. ఇది చాలా అరుదుగా జరుగుతుంది, కానీ తీవ్రమైన సందర్భాల్లో వినికిడి సమస్యలకు కూడా దారితీయవచ్చు. రక్తనాళాలు పగిలిపోవడం తుమ్మును ఆపుకోవడం వల్ల ముక్కు, కళ్ళు మరియు మెదడులోని రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది రక్తనాళాలు పగిలిపోయేలా చేస్తుంది, ముఖ్యంగా ముక్కులో రక్తస్రావం , కళ్ళలో చిన్న రక్తపు చుక్కలు ఏర్పడవచ్చు. మెదడులోని రక్తనాళాలు పగిలిపోవడం చాలా ప్రమాదకరం , స్ట్రోక్‌కు దారితీయవచ్చు. తుమ్ము అనేది డయాఫ్రామ్, ఛాతి కండరాల యొక్క శక్తివంతమైన సంకోచాన్ని కలిగి ఉంటుంది. తుమ్మును ఆపుకోవడం వల్ల ఈ కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది, ఇది నొప్పి , ఇతర సమస్యలకు దారితీస్తుంది.
తుమ్మును ఆపుకోవడం వల్ల తల , మెడ కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది, దీనివల్ల నొప్పి కలుగుతుంది. అరుదైన సందర్భాల్లో, తుమ్మును ఆపుకోవడం వల్ల నరాల సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది.

## ఈ ఆకులు దొరికితే పారేయొద్దు.. గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచే సూపర్ ఫుడ్ ఇది!




బీట్‌రూట్ దుంప ఎంత ఆరోగ్యకరమో, దాని ఆకులు కూడా అంతే పోషక విలువలు కలిగి ఉంటాయి. చాలామంది బీట్‌రూట్ దుంపను మాత్రమే వాడుతుంటారు, ఆకులను పారేస్తుంటారు. కానీ బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు....

**పోషక విలువలు:**
బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ కె, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్ (విటమిన్ బి9), పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ మరియు ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయి.

**ప్రధాన ప్రయోజనాలు:**
రోగనిరోధక శక్తిని పెంచుతుంది: బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి కణాలను రక్షిస్తుంది.
**గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** బీట్‌రూట్ ఆకుల్లో నైట్రేట్లు ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల రక్తపోటు తగ్గుతుంది మరియు గుండె సంబంధిత సమస్యలు నివారించబడతాయి.
**కంటి ఆరోగ్యానికి తోడ్పడుతుంది:** బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ ఎ మరియు లుటీన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. వయసుతో వచ్చే కంటి సమస్యలను నివారించడానికి ఇవి సహాయపడతాయి. ముఖ్యంగా మాక్యులర్ డీజెనరేషన్ మరియు కంటి శుక్లం వంటి సమస్యలను నివారించడంలో ఇవి ఉపయోగపడతాయి.
**ఎముకలను బలపరుస్తుంది:** బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ కె, కాల్షియం మరియు మెగ్నీషియం ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. విటమిన్ కె కాల్షియం గ్రహింపును మెరుగుపరుస్తుంది.

## పరగడుపున పాలు తాగుతున్నారా



పరగడుపున పాలు తాగడం ఆరోగ్యానికి మంచిదా కాదా అనే విషయంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు పరగడుపున పాలు తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెబితే, మరికొందరు దీనివల్ల కొన్ని నష్టాలు కలుగుతాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో పరగడుపున పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలను వివరంగా తెలుసుకుందాం.. పరగడుపున పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: ఉదయం పరగడుపున పాలు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పాలల్లోని పోషకాలు రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడతాయి. దీనిలోని ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ డి మరియు బి12), ఖనిజాలు వంటి అనేక పోషకాలకు మంచి మూలం. పరగడుపున పాలు తాగడం వల్ల ఈ పోషకాలను శరీరం సులభంగా గ్రహిస్తుంది. పాలల్లోని కాల్షియం ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. పరగడుపున పాలు తాగడం వల్ల కాల్షియం గ్రహింపు మెరుగుపడుతుంది, తద్వారా ఎముకలు బలపడతాయి. కొందరికి పరగడుపున పాలు తాగడం వల్ల కడుపులో అసిడిటీ తగ్గుతుంది. పాలు కడుపులోని ఆమ్లాలను తటస్థీకరించడానికి సహాయపడతాయి. పడుకునే ముందు పాలు తాగడం వల్ల మంచి నిద్ర వస్తుందని చాలామంది నమ్ముతారు. ఇది పరగడుపున కూడా కొంతవరకు వర్తిస్తుంది. పరగడుపున పాలు తాగడం వల్ల కలిగే నష్టాలు: కొందరికి పరగడుపున పాలు తాగడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. పాలల్లోని లాక్టోస్ అనే చక్కెర కొంతమందికి జీర్ణం కాదు. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, వికారం, వాంతులు, మలబద్ధకం లేదా డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు పరగడుపున పాలు తాగకూడదు. కొందరికి పరగడుపున పాలు తాగడం వల్ల అసిడిటీ పెరుగుతుంది. ఇది గుండెల్లో మంట, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తుంది. పాలల్లో కొవ్వు , కేలరీలు ఎక్కువగా ఉంటాయి. పరగడుపున పాలు తాగడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. కొంతమందికి పాలు తాగడం వల్ల మొటిమలు, ఎర్రటి దద్దుర్లు వంటి చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పాలు తాగడం వల్ల శరీరంలో ఇనుము గ్రహింపు తగ్గుతుంది అని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, ఇనుము లోపం ఉన్నవారు పరగడుపున పాలు తాగకూడదు. పాలు ఎప్పుడు తాగాలి? పాలు ఎప్పుడు తాగాలి అనేది వ్యక్తిగత శరీరం తత్వాన్ని బట్టి ఉంటుంది. చాలా మందికి భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పాలు తాగడం మంచిది. కొందరికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు పాలు తాగడం కూడా మంచి ఫలితాలను ఇస్తుంది. పరగడుపున పాలు తాగడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే, అలా తాగవచ్చు. కానీ, ఒకవేళ ఏదైనా అసౌకర్యం కలిగితే, పాలు తాగే సమయాన్ని మార్చుకోవడం మంచిది.

## మార్కెట్

### సోలార్ పవర్‌తో నడిచే కారు వేవ్ ఇవా..ఇవీ స్పెషిఫికేషన్స్ !



ప్రముఖ మొబిలిటీ సంస్థ వేవ్ మొబిలిటీ కొత్తగా సౌర విద్యుత్‌తో నడచే ఇవా కారును భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.3.25లక్షలు ఉంటుందని భావిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ.. పెట్రోల్-డీజిల్ భారం తగ్గించుకునేందుకు ఆల్టర్నేటివ్ ఫ్యుయల్ వాహనాలు.. ప్రత్యేకించి ఎలక్ట్రిక్, హైబ్రీడ్ వాహనాల తయారీ మొదలైంది. తాజాగా సోలార్ పవర్‌తోనూ నడిచే కారు కూడా వచ్చేసింది. ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో వేవ్ మొబిలిటీ శనివారం సోలార్ పవర్‌తో నడిచే తన ఇవా కారును ఆవిష్కరించింది.వేవ్ ఇవా కారు మూడు వేరియంట్లు నోవా , స్టెల్లా , వెగా వేరియంట్లలో లభిస్తుంది. ఈ కారు ధర రూ.3.25 లక్షల (ఎక్స్ షోరూమ్) ఉంటుంది. కారు సబ్‌స్క్రిప్షన్‌లు ప్రారంభం అయ్యాయి. బ్యాటరీ ధర రూ.3.99 లక్షలు (ఎక్స్ షోరూమ్) ఉంటుంది. అంటే కారు ధర రూ.6 లక్షల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. ఈ ధరలు తొలి 25 వేల మంది కస్టమర్లకు మాత్రమే పరిమితం అని వేవ్ తెలిపింది.తొలుత 2023 ఎక్స్‌పోలోనే వేవ్ మొబిలిటీ తన సౌర విద్యుత్ వినియోగ కారు ఇవాను ఆవిష్కరించింది. పట్టణ ప్రాంతాల్లో పర్యటించే వారికి సుస్థిరమైన ట్రావెలింగ్ ఆప్షన్‌గా ఈ కారు ఉంటుంది. సింగిల్ చార్జింగ్‌తో 250 కి.మీ దూరం ప్రయాణిస్తుందీ కారు. సౌర విద్యుత్‌తో పని చేయడం వల్ల అదనంగా 3,000 కి.మీ దూరం ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉంటుందీ కారు. వేవ్ ఇవా కారు హై ఓల్టేజ్ పవర్‌ట్రైన్ మోటారుతో వస్తోంది. సూపర్ ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యంతో కేవలం ఐదు నిమిషాల చార్జింగ్‌తో 50 కి.మీ దూరం అదనంగా ప్రయాణించొచ్చు. ఇందులో స్మార్ట్ ఫోన్ ఇంటిగ్రేషన్, ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) అప్‌డేట్స్, రిమోట్ మానిటరింగ్, వెహికల్ డయాగ్నిసిస్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఖర్చులు తగ్గించేలా లైట్ వెయిట్ డిజైన్‌తో వస్తోందీ కారు. ఎంజీ కామెట్ ఈవీకి వేవ్ ఇవా గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు. అర్బన్ మొబిలిటీ అవసరాలు తీర్చుకోవడానికి ఉపకరిస్తుంది. సగటున ప్రతి రోజూ 35 కి.మీ దూరం ప్రయాణించొచ్చు. మోడర్న్ ఫ్యామిలీకి కోసం ఇన్నోవేషన్‌తో రూపొందించిన అర్బన్ వెహికల్ ఇది అని వేవ్ మొబిలిటీ సీఈఓ కం కో ఫౌండర్ నీలేశ్ బజాజ్ చెప్పారు.

## లగ్జరీ ఇండ్లకు ఫుల్ గిరాకీ..
## భారీగా తగ్గిన చౌక ఇండ్ల సేల్స్.. కారణమిదే..!



కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకోవడానికి ప్రయత్నించారు. సాధ్యమైనంత వరకూ స్పేసియస్‌గా ఉండే ఇండ్లను సొంతం చేసుకోవడానికి మొగ్గు చూపారు. క్రమంగా విశాలమైన ఇండ్ల నుంచి లగ్జరీ ఇండ్ల కొనుగోలు వైపు కస్టమర్లు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా తక్కువ ధరకే లభించే అపార్ట్‌మెంట్లను కొనుగోలు చేసే వారు తగ్గిపోతున్నారు. 2024లో రూ.50 లక్షల్లోపు ధర గల అపార్ట్‌మెంట్ల విక్రయాలు 14శాతం తగ్గి 38,626 యూనిట్లకు పరిమితం అయ్యాయి. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లోనూ 'చౌక ధర ఇండ్ల వెంచర్లు'తగ్గిపోయాయని ప్రముఖ రియాల్టీ కన్సల్టెంట్ జేఎల్‌ఎల్ ఇండియా పేర్కొంది.అదే సమయంలో 2024లో ఏడు ప్రధాన నగరాల పరిధిలో అపార్టుమెంట్ల విక్రయాలు సుస్థిర వృద్ధి సాధించాయి. ముంబై (ముంబై సిటీ, ముంబై సబర్బన్, థాణే సిటీ, నేవీ ముంబై), ఢిల్లీ-ఎన్‌సీఆర్ (ఢిల్లీ, గురుగ్రామ్, నొయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్, ఫరీదాబాద్, సోహ్నా), బెంగళూరు, పుణె, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల పరిధిలో 2023తో పోలిస్తే గతేడాది అపార్ట్‌మెంట్ల విక్రయాలు 11 శాతం పెరిగాయి. 2024లో రికార్డు స్థాయిలో 3,02,867 (2023లో 2,71,818 అపార్ట్‌మెంట్లు) అపార్ట్‌మెంట్ల విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది అమ్ముడైన ఇండ్లలో అపార్ట్‌మెంట్లు, రో హౌసెస్, విల్లాలు ఉన్నాయని జేఎల్‌ఎల్ ఇండియా తెలిపింది.రూ.50 లక్షల్లోపు ధర గల ఇండ్ల విక్రయాలు 45,160 (2023) నుంచి 38,626 యూనిట్లకు పరిమితం అయ్యాయి. రూ.కోటి ధర గల ఇండ్ల విక్రయాలు 2023లో 1,02,685 యూనిట్లు ఉంటే, 2024 లో 1,02,886 యూనిట్లు అమ్ముడయ్యాయి. రూ.కోటి నుంచి రూ.3 కోట్ల లోపు విలువ గల ఇండ్లకు డిమాండ్ పెరిగింది. 2023తో పోలిస్తే 2024లో రూ.కోటి-రూ.3 కోట్ల విలువ గల ఇండ్ల విక్రయాలు 18 శాతం పెరిగి 1,01,451 యూనిట్ల నుంచి 1,19,990 యూనిట్లకు పెరిగాయి.రూ.3-5 కోట్ల మధ్య విలువ గల ఇండ్ల విక్రయాలు 86 శాతం వృద్ధి చెందాయి. 2023లో 13,881 ఇండ్లు అమ్ముడైతే 2024లో 25,833 యూనిట్ల ఇండ్లు విక్రయించారు. ఇక రూ.5 కోట్ల పై చిలుకు ధర గల లగ్జరీ ఇండ్లకూ 80శాతం గిరాకీ పెరిగింది. 2023లో కేవలం 8,641 యూనిట్ల ఇండ్లు విక్రయిస్తే, గతేడాది 15,532 యూనిట్లకు పెరిగాయి. పట్టణీకరణ, మౌలిక వసతుల అభివృద్ధితో ప్రీమియం ఇండ్లకు గిరాకీ ఎక్కువైంది. ప్రజల ఆదాయం పెరుగుదలతోపాటు జీవన ప్రమాణాల్లో మార్పులు కూడా లగ్జరీ ఇండ్లకు గిరాకీ పెరగడానికి కారణం అని జేఎల్‌ఎల్ ఇండియా తెలిపింది.

## నామినీలు తప్పనిసరి




బ్యాంక్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు, లాకర్లు ఇక నుంచి కచ్చితంగా నామినీలు తప్పనిసరి చేయాలని బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ తాజాగా ఆదేశించింది. దేశవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో బ్యాంక్ ఖాతాలకు నామినీలు లేరని, వెంటనే పాత, కొత్త ఖాతాలకు కచ్చితంగా నామినీ ఉండాల్సిందేనని శుక్రవారం ఆదేశించింది. డిపాజిటర్ మరణించిన వారి కుటుంబీలకు ఆయా డిపాజిట్లను సమర్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో చాలా డిపాజిట్ ఖాతాలకు నామినీలు లేరని సెంట్రల్ బ్యాంక్ గుర్తించింది. మరోవైపు, బ్యాంక్ ఖాతాకు సంబంధించి లావాదేవీలకోసం '1600ఎక్స్ఎక్స్' ఫోన్ నంబర్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సెంట్రల్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక మోసాలను నియంత్రించడానికి ఈ సరికొత్త నంబర్‌ను ప్రవేశపెట్టింది ఆర్బీఐ. అలాగే ప్రమోషనల్ కోసం బ్యాంకులు, ఇతర రెగ్యులేటెడ్ సంస్థలు 140ఎక్స్ఎక్స్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.


## పాత ఆదాయం పన్ను చట్టానికి
## చెల్లు చీటేనా..

బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయం పన్ను బిల్లు పాత ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేస్తూ.. అందరికి సులభంగా, స్పష్టంగా అర్థమయ్యేలా కొత్త ఆదాయం చట్టం తేవడానికి కేంద్రం సన్నద్ధమైంది. ఇందుకు బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బిల్లు ప్రవేశ పెట్టనున్నారు.

**బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయం పన్ను బిల్లు**
ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.

**ఆరు నెలల్లో పాత చట్టాన్ని సమీక్షిస్తామన్న నిర్మలమ్మ**
2024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.

## వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్ టీవీఎస్ జూపిటర్.. ఇవీ ఫీచర్లు..!




ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ టీవీఎస్ మోటార్స్.. వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్‌ను శనివారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో ప్రదర్శించింది. పెట్రోల్‌తో నడిచే టూ వీలర్లను తయారు చేసిన ఆటోమొబైల్ సంస్థలు ఇప్పుడు సీఎన్జీ వినియోగ వాహనాల తయారీ వైపు మళ్లుతున్నారు. ఇప్పటికే బజాజ్ ఆటో.. ప్రపంచంలోనే తొలి బజాజ్ సీఎన్జీ మోటారు సైకిల్‌ను ఆవిష్కరించింది. అదే బాటలో ప్రయాణిస్తున్న టీవీఎస్ మోటార్స్.. వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్‌ను శనివారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో ప్రదర్శించింది. టీవీఎస్ తన జూపిటర్ స్కూటర్ కాన్సెప్ట్ మోడల్‌ను ప్రదర్శించింది. త్వరలో ఇది కస్టమర్లకు చేరువ కానున్నది.బజాజ్ ఫ్రీడం 125సీఎన్జీ మోటార్ సైకిల్ మాదిరిగానే టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ పని చేస్తుంది. 125సీసీ పెట్రోల్ మోడల్ స్కూటర్ తరహాలోనే సీఎన్జీ స్కూటర్ డిజైన్ చేశారు. ఈ స్కూటర్‌లో 1.4 కిలోల సీఎన్జీ ట్యాంకుతోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంకు కూడా ఉంటుంది. ఒక కిలో సీఎన్జీతో టీవీఎస్ జూపిటర్ స్కూటర్ 84 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఒక్కసారి ట్యాంక్ నింపితే 226 కి.మీ దూరం వరకూ ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ ఇంజిన్ గరిష్టంగా 5.3 బీహెచ్‌పీ పవర్, 9.4 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ప్రస్తుతం టీవీఎస్ జూపిటర్ రూ.88,174 (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.99,015 (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది. ఈ పరిస్థితుల్లో సీఎన్జీ టీవీఎస్ స్కూటర్ ధర రూ.90,000 నుంచి రూ. 99,000 (ఎక్స్ షోరూమ్) ఉంటుందని భావిస్తున్నారు. ఫోన్ చార్జింగ్ కోసం యూఎస్బీ చార్జింగ్ పోర్ట్, స్టాండ్ కటాఫ్ సేఫ్టీ సిస్టమ్, బ్లూటూత్ కనెక్టివిటీ సపోర్ట్ తదితర ఫీచర్లు ఉంటాయి. ఎకనమికల్, ఎకో ఫ్రెండ్లీ స్కూటర్‌గా నిలుస్తుంది.

గాయత్రి విద్యార్థులకు జాతీయ

## రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**



**పెద్దపల్లి,జనవరి18(నినాదం):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాల లలో విద్యార్థులకు ట్రాఫిక్ సీ.ఐ.అనిల్ కుమార్ ట్రాఫిక్ రూల్స్,రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్,హెల్మెట్ ఉపయోగాలపై అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా సీ.ఐ.మాట్లాడుతూ, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు.ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని,వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని, వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని సూచించారు.వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వలన ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.డ్రంకెన్‌డ్రైవ్,అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని,జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్, ప్రిన్సిపాల్ రవీందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

కనగర్తి ప్రభుత్వ హైస్కూల్లో

## న్యాయ విజ్ఞాన సదస్సు...

**హాజరైన జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్**



**సుల్తానాబాద్, జనవరి 18 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామం లో ని ప్రభుత్వహైస్కూల్లో సుల్తానాబాద్ మండల న్యా య సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ హా జరై మాట్లాడుతూ,విద్యార్థులు చిన్న నాటి నుంచే క్రమశిక్షణనుఅలవాటుచేసుకోవాలని, ప్రతి విద్యా ర్థికి లక్ష్యంగా ఉండాలన్నారు.లక్ష్యాన్ని నెరవేర్చుకు నేందుకు కృషి చేయాలని, లక్ష్యసాధనలో ఎన్నిసా ర్లు విఫలమైనా మరో అవకాశం ఉందనే ఆశావాద దృక్పథంతో ఉండాలన్నారు.ప్రతి విద్యార్థి చట్టాల పై అవగాహన పెంచుకో వాలని సూచించారు.అ లాగే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, గంజాయి,మద్యం,సిగరెట్ దూరంగా ఉంటూ మం చి ఉన్నత విలువలు గలవిద్యార్థులతయారై దేశా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో ఓదెల విద్య అధికారి రమేష్, సుల్తా నాబాద్ బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్, ఏజీపీ ఆంజనేయులు, న్యాయవాదులు భూమయ్య, శి వకృష్ణ, నరసయ్య, రాజు, తిరుపతి తో పాటు ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేఫ్టీ మోకులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి



**సుల్తానాబాద్, జనవరి 18 (నినాదం):** సేఫ్టీ మోకులు మంజూరు చేయాలని రవాణా శా ఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాన ని హామీ ఇచ్చారు. అలాగే సేఫ్టీ మోకులు త్వరలో మంజూరు చేసి,గీత కార్మికులకు అందజేయడానికి కృషి చేస్తాన నిచెప్పారు.ఈ కార్యక్రమంలో కొయ్య డ ఎల్లయ్య గౌడ్,పోడేటివెంకటేష్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్,రవీందర్ గౌ డ్, శ్రీనివాస్ గౌడ్, అంజయ్య గౌడ్, పెరమండ్ల రం గస్వామి గౌడ్ తో పాటు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

**మంథని జనవరి 18 (నినాదం న్యూస్):**



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం పోతారం గ్రామంలో చోటుచేసుకుంది.. ఎస్ఐ గోపతి నరేష్ వివరాల ప్రకారం ముత్తారం మండలం పోతారం గ్రామంలో బండ రామకృష్ణ(32) పెయింటర్ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతడు చేస్తున్న పెయింటర్ పనికి టైం కు డబ్బులు రాకపోగా అతడు మానసికంగా కుమిలిపోతూ గత వారం రోజుల క్రితం పురుగుల మందు సేవించి అపరమర్స్థితిలోకి వెళ్లి పోయాడు. అది గమనించిన అతని భార్య తన భర్త పురుగుల మందు సేవించాడని తోటి వారి సహాయంతో మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్, హైదరాబాద్ లో ని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య మానస, కుమారుడు , కూతురు ఉన్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి,జనవరి 18(నినాదం)** జిల్లా కేంద్రంలోని ఆర్.కే.గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గంలోని 368 మంది లబ్దిదారులకు సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,తహసీల్దార్ రాజ్ కుమార్,నూగిళ్ల మల్లయ్య,సయ్యద్ మస్త్రత్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,కడర్ల శ్రీనివాస్,సమా రాజేశ్వర్ రెడ్డి, సందనావేణి రాజేందర్,చిలుక సతీష్, భూతగడ్డ సంపత్,ధరవేనా నర్సింగ్ యాదవ్,కూర మల్లరెడ్డి కొమ్ము పోచలు,తులా మనోహర్ రావు, పట్టణ కౌన్సిలర్లు మరియు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్. యు.ఐ.నాయకులు మరియు సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు మరియు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా పథకాలకు తుది అర్హుల జాబితా ఎంపిక

**పాలకుర్తి మండలం జి.డి.నగర్ లో పర్యటన జిల్లా కలెక్టర్ కోయ హర్ష**



**పెద్దపల్లి,జనవరి18(నినాదం):** గ్రామ సభల ఆమోదంతోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్ దే

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని జనవరి 18 (నినాదం న్యూస్):** బీసీలకు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని, అలాంటి మహనీయుల విగ్రహాల వెనుక దాగి ఉన్న చరిత్రను తెలియజేయాలనే ఆలోచనతో మంథనిలో విగ్రహాలు ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఆనాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు నేలవంక కింద చూసి నడిచే వారని కనీసం పెద్దవాళ్లను తల ఎత్తి చూసేవారు కాదన్నారు. అలాంటి పరిస్థితులను మార్చిన చరిత్ర ఎన్టీఆర్‌దేనని అన్నారు. ఈనాడు బీసీలు రాజకీయంగా ఇంత ఎత్తు ఎదిగారంటే అందుకు ఎన్టీ రామారావు కారణమన్నారు. ఎన్టీఆర్ రాకముందు కాంగ్రెస పార్టీ తమ చెక్కు చేతల్లో ఉండే వాళ్లను మాత్రమే రాజకీయంగా వాడుకునే వారని, ఎస్సీల్లో రిజర్వేషన్లు ఉన్నా స్వతంత్ర ఆలోచన శక్తి ఉండేది కాదన్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ ఎస్సీలను ముందుకు తీసుకువచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే మనం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగింద న్నారు. బీసీలు ఎస్సీలు ఎస్టీ మైనార్టీలు ఇప్పటికైనా కళ్లు తెరిచిమహనీయుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

## అర్హులకే సంక్షేమ ఫలాలు : అదనపు కలెక్టర్

**పకడ్బందీగా లబ్ధిదారుల ఎంపిక - పొరపాట్లు జరిగితే చర్యలు తప్పవు**



**మంథని జనవరి 18( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులకే సంక్షేమ ఫలాలు అందించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుమన్ సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ ఎం పి ఓ గోవర్ధన్ అధికారులు పాల్గొన్నారు

## స్ఫూర్తి ప్రదాత.. ఎన్టీఆర్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 18, (నినాదం న్యూస్):** తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు శనివారం శ్రీరాంపూర్ లో ఘనంగా నిర్వహించారు. తెదేపా పెద్దపల్లి పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి తలారి రాజు శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి, పార్టీ కార్యాలయం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిగంటి రాజయ్య, ఆవుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలి సంఘం నాయకులకు ఘన సన్మానం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 18(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని మాలి సంఘం భవనంలో నూతనంగా గెలుపొందిన మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్, జిల్లా అధ్యక్షులు సండే వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి నికోడే గంగారామ్ ను కౌటాల మండల గ్రామ ప్రజలు శనివారం శాలువలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యాంరావ్ మాట్లాడుతూ మాలి సంఘం రాష్ట్ర ఎన్నికల్లో నన్ను గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించిన ఈ ప్రజలకు నేనెప్పుడూ రుణపడి ఉంటానన్నారు. మాలి కులస్తుల మొదటి లక్ష్యం ఎస్టి హోదా కోసం అహర్నిశలు కష్టపడుతానన్నారు. మాలి కులస్తుల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ స్థానిక ఎన్నికల్లో వారికి అండగా ఉంటానన్నారు. అత్యధిక స్థానాలలో మాలి కులస్తులు ఉండేలా కృషి చేస్తానన్నారు. వెనుకబడిన కులానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్ మాట్లాడుతూ మాలి కులస్తులంతా ఏకమై ఎస్టి హోదా కోసం గ్రామ గ్రామాల నుంచి తరలివచ్చి పోరాటాలు చేసి ఎస్టి హోదా సాధించుకోవాల్సిందేనన్నారు. వెనుకబడిన మాలికులస్తుల స్థితిగతులను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త జీవో తీసి, అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు ఆదే నాందేవ్, సునులె ప్రదీప్, తాజా మాజీ సర్పంచ్ వశాఖ నిహారిక - జ్యోతి రావు, ఆదె శ్రీనివాస్, మోర్లె రమేష్, సెండె నాందేవ్, గోపి, నారాయణ, వెంకటి, రాము, ముక్తేశ్వర్, పాండురంగ, శ్రీకాంత్, సోమయ్య, మొండి, సంతోష్, శ్రీనివాస్,సతీష్,బాపురావు,భీమ్రావు,వివిధగ్రామాప్రలు పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్ కు పచ్చ జెండా

**గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం - 2 మున్సిపాలిటీలు, 8 గ్రామ పంచాయతీలు విలీనం**



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 18, నినాదం న్యూస్:** మంచిర్యాల కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిర్యాల కార్పొరేషన్ గా మార్చుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి తిరుపతి గెజిట్ విడుదల చేశారు. మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలతో పాటు హాజీపూర్ మండలంలోని 8 గ్రామ పంచాయతీలు విలీనం కానున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీ, హాజీ పూర్ మండలంలోని గ్రామపంచాయతీలు వేంపల్లి, ముల్కల గుడిపేట, చందనపూర్, నర్సింగాపూర్, కొత్తపల్లి, పోచంపాడ్, నాంనూర్ గ్రామపంచాయతీ పరిధిలో జనాభా ప్రకారం మంచిర్యాల కార్పొరేషన్ లో సుమారు 2.50లక్షల పైగా జనాభా ఉంటుందని ప్రభుత్వానికి నివేదిక ఆధారంగానే కార్పొరేషన్ అడుగులు వేశారు. దీంతో మంచిర్యాలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నుండి నిధులు భారీగా విడుదల చేసే అవకాశం ఉండడంతో మంచిర్యాల రూపురేఖలు మారిపోనున్నారు. గందరగోల పరిస్థితుల్లో కౌన్సిలర్లు.. మళ్లీ పోటీ చేసేందుకు కౌన్సిలర్లు ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఎన్నికల కోసం వారిని మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కార్పొరేషన్ కావడంతో తమ వార్డు తారుమారయితే తమ పరిస్థితి ఏంటని పలువురు కౌన్సిలర్ లో ఆందోళన మొదలైంది. రిజర్వేషన్లు సైతం మారనున్నడంతో వారిలో భయం నెలకొంది. ఏది ఏమైనా మంచిర్యాల రూపురేఖలు మారనున్నడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక పోరుకు సిద్ధం కావాలి : ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 18(నినాదం)** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండకేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలలో అనుసరించాల్సిన తీరు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో వారసంతలో ప్రజల సౌకర్యార్థం 3.5 లక్షలతో టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు,బసర్కర్ విశ్వనాథ్, దుబ్బుల నానయ్య, టిపిసిసి సభ్యులు అర్షద్ హుస్సేన్, నాయకులు ఉమ మహేష్, తిరుపతి, రవీందర్ గౌడ్, డబ్బా బాపు, కలీం పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.టీ రామారావు 29 వ వర్ధంతి వేడుకలు

**మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి**



**పెద్దపల్లి,జనవరి18(నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని,అయ్యప్ప దేవాలయం కూడలిలో స్వర్గీయ ఎన్.టి.రామారావు వర్ధంతి వేడుకలు మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఎన్.టీ.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు మట్లాడుతూ,స్వర్గీయ ఎన్టీ రామారావు గొప్ప నాయకుడ ని, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,సామాజిక నాయకులు,సినీ ప్రపంచంలో,పాత్రలకు జీవం పోసిన మహా నాయకుడని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ కు, కేంద్ర ప్రభుత్వం, భారతరత్న బిరుదు ఇవ్వాలని, ముఖ్యమంత్రి గా పనిచేసిన కాలంలో, నిరుపేదలకు ఇండ్లు,జనతా వస్త్రాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం,బడుగు బలహీన వర్గాలకు,33 శాతం రిజర్వేషన్లు,మహిళలకు, తండ్రి ఆస్తిలో హక్కు,అనేక పథకాల ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు.మద్యపానం సంపూర్ణంగా నిషేధించిన ప్రభుత్వం, అనేక పథకాలు ప్రవేశపెట్టి,ప్రజల నాడుల్లో,చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకులనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో,తెలుగుదేశం నాయకులు కొప్పుల మురళి పుల్లూరి మధు,ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మున్సిపల్ కౌన్సిలర్, భూత గడ్డ సంప త్,మహేందర్, భీమోజు సురేందర్,బొడ్డుపల్లి అశోక్, తాళ్ల కళ్యాణ్,కొప్పుల మురళి,జాపతి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్య ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు





**సుల్తానాబాద్, జనవరి 18 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలో ర్యాకం చొక్కయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కన్య ఫ్యామిలీ రెస్టారెంట్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని చొక్కయ్య ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే చిం తకుంటవిజయరమణారావురెస్టారెంట్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బాయి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు పన్నాల రాములు, దుగ్యాల సంతోష్ రావు, అమీరి శెట్టిరాజలింగుతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా విద్యాధికారి



**జగిత్యాల (నినాదం):** పి ఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ను జగిత్యాల జిల్లా విద్యాధికారి కే. రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ జగిత్యాల జిల్లా పక్షాన జిల్లా విద్యాధికారి కే రాము కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్ర మంలో పి ఆర్ టి యు తెలంగాణ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్ రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులు పల్లెపాటి వేణుగోపాల్ రావు, అశఫే క్హుస్సేన్, శివకృష్ణ, ప్రవీణ్, సందీప్, మహేష్, వినోద్ టి ఎం టి యు, జిల్లా శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.



## నూతన షోరూం ప్రారంభించిన
# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్
### పాల్గొన్న జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్



**హైదరాబాద్, (నినాదం):** బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతి గాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, హైదరాబాద్, టోలిచౌకి ప్రాంతంలో తమ సరికొత్త కొత్త షోరూమ్ను ఘనంగా ప్రారంభించినట్లుగా ఆనందోత్సాహాలతో ప్రకటించింది. దేశ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ విస్తరణ కొనసాగింపులో భాగంగా, హైదరాబాద్ నగరంలో ఇది 15వ షోరూమ్. 10,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆకర్షణీయంగా ముస్తాబు చెయ్యబడిన ఈ కొత్త షోరూమ్, హైదరాబాద్, టోలిచౌకి ప్రజలకు అసమానమైన ఆభరణాల షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపీనాథ్, షేక్ పేట్ కార్పొరేటర్ మొహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఇతర పుర ప్రముఖులు, కస్టమర్లు, మలబార్ మేనేజ్మెంట్ బృందం సమక్షంలో, ఈ కొత్త షోరూము ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కొత్త షోరూమ్ ప్రారంభం సందర్భంగా, మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహ్మద్ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ "హైదరాబాద్లో మా 15వ షోరూమ్ను ప్రారంభించడం పట్ల మేము ఎంతో సంతోషిస్తున్నాము టోలిచౌకి ప్రాంతంలోని కస్టమర్లకు అద్భుతమైన మా సేకరణలను సందర్శించే అవకాశాన్ని అందిస్తున్నాము. ఈ కొత్త షోరూమ్ ప్రారంభంతో, మా కస్టమర్లకు సాంప్రదాయ ఆభరణాల నుండి సమకాలీన శైలి ఆభరణాల వరకు, అత్యుత్తమ నైపుణ్యంతో కూడిన డిజైన్లను విస్తృత శ్రేణిలో అందిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము" అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, 2025 జనవరి 18 నుండి జనవరి 31 వరకు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేక వెండి ఆఫర్ను అందిస్తోంది. ప్రతి కొనుగోలుతో పాటు, కస్టమర్లు ఒక వెండి నాణెం (బంగారంతో సమాన బరువు కలది) ఉచితంగా పొందవచ్చు. 1993లో కేరళలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, భారతదేశంలోని ప్రముఖ వైవిధ్యభరితమైన వ్యాపార సమ్మేళనం అయిన మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా 13 దేశాలలో 375కి పైగా షోరూమ్లతో, అతిపెద్ద ఆభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో 6వ స్థానం ఆక్రమించింది, డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది. పారదర్శకత, అద్భుతమైన హస్తకళలతో పాటు కస్టమర్-కేంద్రీకృత సేవలకు అచంచలమైన నిబద్ధతకు ప్రసిద్ధిగాంచింది, ఆభర ణాల పరిశ్రమలో విశ్వసనీయమైన పేరుగా మలబార్ కొనసాగుతోంది.

## జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్, జనవరి 18 (నినాదం):** మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# ఓటు వజ్రాయుధం
### ■ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 18, (నినాదం):** ఓటు వజ్రాయుధం లాంటిదని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీన 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవంలో "ఓటు లాంటిది ఇంకొకటి లేదు – నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఆడియో, వీడియో సందేశాల ద్వారా ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్స హిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీ రాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలు వారి కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేసి సంబంధిత సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టాలని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారిని సన్మానించి, ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దిన పత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, డిపిఓ దేవ్ రాజ్, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షాఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిసిఓ సర్దార్ సింగ్, డిడబ్ల్యూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారు.. మట్టి తవ్వకాలు ఆపండి
### ఎమ్మెల్యే కనుసన్నల్లోనే మట్టి దందా - మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 18 (నినాదం):** జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరాన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నేతృత్వంలో ఇసుక మట్టిని తోడి అక్రమంగా తరలించి డబ్బులు దండుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల గోదావరి నది తీరాన ఇసుక మట్టి తొలగించిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి నది తీరాన ఉన్న మట్టిని వందలాది లారీల ద్వారా తరలిస్తున్న అధికార యంత్రాంగం మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇలా గోదావరిలో ఇసుక, మట్టి తీయడం వలన వర్షాకాలంలో గోదావరిలో నీరు వచ్చిన తర్వాత ప్రజలకు ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రాణాపాయం పొంచి ఉందన్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, నాయకులు అక్కూరి సుబ్బయ్య, వంగ తిరుపతి, రఫిక్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## థమన్ వ్యాఖ్యలపై...
# స్పందించిన చిరంజీవి



బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ధి కావడం లేదు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.



## ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్లు సింహం, కుక్క రిఫరెన్స్లు వాడగా.. ఇవి ట్విట్టర్లో హాట్ టాపిక్గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

# సామ్ ఎన్నాళ్లీ వెయిటింగ్..?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్య తెలుగు సినిమాలు చేయడం మానేసింది. విజయ్ దేవరకొండ తో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. బాలీవుడ్ లో ఒక వెబ్ సీరీస్ ని పూర్తి చేసింది. సిటాడెల్ వెబ్ సీరీస్ తో మరోసారి బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించింది. ఐతే సమంత తెలుగు సినిమాల కోసం ఆమె ఫ్యాన్స్ ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. మా ఇంటి బంగారం సినిమా ప్రకటించింది కానీ ఆ తర్వాత ఎందుకో సైలెంట్ అయిపోయింది. సమంత నెక్స్ట్ సినిమా అప్డేట్ కోసం ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. అందుకే ఆమె కమర్షియల్ సినిమాలతో పాటుగా ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు కూడా చేస్తూ వచ్చింది. ఐతే ఖుషి సినిమాకు ముందు యశోద, శాకుంతలం సినిమాలు చేసినా అవి ఎందుకో వర్క్ అవుట్ కాలేదు. అందుకే ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో రావాలని ఫిక్స్ అయ్యింది అమ్మడు. ఐతే విజయ్ దేవరకొండతో చేసిన ఖుషి తర్వాత పూర్తిగా తన ఫోకస్ అంతా కూడా బాలీవుడ్ మీదే పెట్టింది. సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుందా అని ఆమె ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు.



ఊర్వశీ రౌతేలా

నినాదం సినిమా

# క్షమించండి సార్..
### సైఫ్ అలీఖాన్కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్లో ఉన్నాను. ఇప్పట ివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్లో మూడ్లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

## సీనియర్ ఎన్టీఆర్కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్రామ్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్తో కలిసి హైదరాబాద్లోని ట్యాంక్బండ్ ఎన్టీఆర్ ఘాట్కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741